




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 49 | కర్నూలు | గురువారం 13 మార్చి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

**ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట**
**విద్యాఉద్యోగాల్లో 33శాతం రిర్వేషన్లు మా ఘనతే**
**తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు**
**డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు**
**మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎంచంద్రబాబు**



అమరావతి,మార్చి12(శ్రీచక్ర) : తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తు న్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత విరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ÷ర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమారావతి బ్రతికిందన్నారు.

## మండలిలో వాయిదా తీర్మానాల గొడవ

**చర్చలకు వైకాపా పట్టు..సభ కాసేపు వాయిదా**

అమరావతి,మార్చి12 (శ్రీచక్ర) : ఏపీ శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభం కాగానే వాయిదా తీర్మానలపై చర్చకు వైకాపా పట్టుబట్టింది. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో ఛైర్మన్ పదినిముషాలు సభను వాయిదా వేశారు. సభ మొదలైన వెంటనే వైసీపీ సభ్యుల ఆందోళనలతో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలిలో విద్యారంగ సమస్యలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ మోషేన్‌రాజు తిర్కరించారు. దీంతో వాయిదా తీర్మానంపై చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన , ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులపై నినాదాలు చేశారు. అంతే కాకుండా ఛైర్మన్ పోడియం వద్దకు దూసుకెళ్లి ప్లకార్డులతో నిరసనకు దిగారు వైసీపీ ఎమ్మెల్సీలు. దీంతో సభలో రచ్చ చోటు చేసుకుంది. వైసీపీ ఆందోళనపై మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. షార్ట్ డిస్కషన్‌లో అన్నీ చర్చిద్దామన్నారు. రూ.4,500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. విద్యుత్ ఛార్జీలు పెంచుతారు.. వాళ్లే ధర్నా చేస్తారంటూ మండిపడ్డారు. అయితే మంత్రి చెప్పినప్పటికీ వైసీపీ సభ్యులు వెనక్కి తగ్గలేదు. దీంతో వైసీపీ సభ్యుల ఆందోళన నేపథ్యంలో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్

**మెడికల్ కాలేజీలు మంజూరు చేసిన పూర్తి చేయలే**
**కేంద్రం రుణం, గ్రాంట్ల రూపంలో 4900 కోట్లు మంజూరు**
**జగన్ చేతకానితనం రుజువయ్యిందన్న మంత్రి సత్యకుమార్**




అమరావతి,మార్చి12(శ్రీచక్ర) : రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అప్పుల రెడ్డి వైఎస్ జగన్.. రాష్ట్ర వైద్య విద్యను కూడా భ్రష్టు పట్టించారంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిప డ్డారు. జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ఏపీకి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లి చ్చిందన్నారు. చేతకాని నాటి సీఎం జగన్ పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కూడా కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదన్నారు. ఈ మేరకుమాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. జగన్‌ను అప్పుల రెడ్డి అని సంభోదిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు ఏపీ మంత్రి. ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8,480 కోట్లలో కేవలం 15? మాత్రమే నాలుగేళ్లలో ఖర్చు చేశారని తెలిపారు. మిగిలిన నిధుల్ని జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. దాని కారణంగా రాష్ట్రం 2500 మెడికల్ సీట్లు మూల్యంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ÷ాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే జగన్ కుట్ర అర్థమవుతోందన్నారు. 5 మెడికల్ కాలేజీలలో అరకొర మౌలిక వసతులతో, కేవలం పేరు కోసం ఆర్భాటంగా తరగతులు ప్రారంభించారని విమర్శించారు. చదువు చెప్పడానికి అధ్యాపకులు లేరు.. సేవలందించడానికి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది లేరన్నారు. బాలికలు ఉండడానికి వసతి భవనాల్లేవన్నారు. పులివెందుల కళాశాలకు ప్రజాధనం రూ.300 కోట్లు ఖర్చు పెట్టిన జగన్, మదనపల్లిలో రూ.500 కోట్లకు గాను రూ.30 కోట్లు కుడా ఖర్చు పెట్టలేదన్నారు. నర్సీపట్నంకు కేవలం 2 శాతం నిధులు, పాలకొల్లు కాలేజీకి సున్నా నిధులు ఖర్చు పెట్టారని మండిపడ్డారు. అన్ని మెడికల్ కాలేజీల పరిస్థితి ఇదే అని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పార్వతీపురం కాలేజీ పట్ల చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వం టెండర్లు కూడా పిలువలేదన్నారు.

## ప్రశ్నోత్తరాల్లో పలు అంశాల ప్రస్తావన

**రెవెన్యూ భూ సమస్యలే అధికమన్న మంత్రి అనగాని**

అమరావతి,మార్చి12 : ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం సభలో ప్రశ్నోత్తరాలల్లో పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సభ్యుల ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పారు. రెవెన్యూ సమస్యలు, భూ కబ్జాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమాధానం ఇచ్చారు. ఏఏ ప్రాంతాల్లో భూముల సర్వే జరుగుతుందో వివరించారు. భూ హక్కులు ఉన్న యజమానికి న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగానే ఉన్నాయని తెలిపారు. 2లక్షలకు పైగా అర్జీలు భూ వివాదాలపైనే వచ్చాయని అన్నారు. సమగ్ర భూ సర్వే జరుగుతుందని తెలిపారు. గత వైసీపీప్రభుత్వం భూ సర్వేను అవినీతి మాయంగా మార్చిందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం భూ సర్వే పేరుతో మంచి నిర్ణయం తీసుకుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సభ్యులు కొణతాల రామకృష్ణ, కాల్వ శ్రీనివాసులు అడిగారు. ఈ విషయంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హడావుడి చేసిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ఒక జీఓ ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జర్నలిస్టుల హోసింగ్‌పై సీఎం చంద్రబాబు సీరియస్‌గా దృష్టి పెట్టారని తెలిపారు. ఈ విషయంపై కోర్ట్‌ల డైరెక్షన్ కూడా ఉందని గుర్తుచేశారు. అన్ని అంశాలు దృష్టిలో పెట్టుకుని న్యాయం చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుపై చర్చ జరిగింది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానాలు చెప్పారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు.

## అధికారంలో ఉన్నా...ప్రతిపక్షంలో ఉన్నా

**ప్రజల వెంటే మనది నిరంతర పయనం**
**ప్రతిపక్షంలో కూర్చోవడం నకు కొత్తేమీ కాదు**
**మూడునాలుగేళ్ల తరవాత మళ్లీ మనదే అధికారం**
**వైసిపి ఆవిర్భావ వేడుకల్లో జగన్ ఉద్ఘాటన**



అమరావతి,మార్చి12(శ్రీచక్ర) : అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఏపీ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరైన వైఎస్ జగన్.. మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ఇవాళ 15వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటోంది. ప్రజల కష్టాల నుంచి వైఎస్సార్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోంది. ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదు. అధికారంలో ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు ధీటైన సమాధానమే ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని అన్నారు. జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. ఇవాళ ప్రజల్లోకి ధైర్యంగా కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే స్థితిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. 3-4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అని రు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన.. ఇవాళ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఫీజు పోరు గురించి ప్రస్తావించారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్యనేతలంతా పాల్గొన్నారు. పరమావధిగా ఎదుగుతున్న వైఎస్సార్ సీపీ సవాళ్లనే సోపానాలుగా మార్చుకుంది. ప్రజాసమస్యల పరిష్కారంపై మడమ తిప్పకుండా పోరాటాలు చేస్తోంది. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే రాజకీయాల్లో నైతిక విలువలను చాటిచెప్పిన వైఎస్ జగన్ 'నేను విన్నాను..

## దవలవారీగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు

**ఫీజుల చెల్లించకుండా బకాయి పెట్టిన జగన్ ప్రభుత్వం**
**మండలిలో స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేశ్ హామీ**

అమరావతి,మార్చి12(శ్రీచక్ర) ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తిరిగి తీసుకువస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు. పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు. రాబోయే 5 ఏళ్లలో చిక్కీల కింద రూ. 240 కోట్లు, కోడి గుడ్లపై రూ.144 కోట్లు ప్రభుత్వం సేవ్ చేస్తుందని, చాలా పారదర్శకంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ సొమ్ము ఆదా చేశామన్నారు. ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యమని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తామన్నారు. పుస్తకాల్లో ప్రతి ఛాప్టర్‌కు క్యూఆర్ కోడ్ అమలు చేస్తున్నామన్న లోకేశ్.. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' గా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# సంపాదకీయం

## సురక్షిత మంచినీరు ఎండమావేనా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది. దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్‌ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడ టానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది.

## భవన నిర్మాణానికి 24 గంటల్లో అనుమతులు

ప్రాంతీయ పట్టణ ప్రణాళిక జోనల్ డిప్యూటీ డైరెక్టర్ విజయ భాస్కర్
నూతన మార్గదర్శకాలపై సిబ్బందికి అవగాహన సదస్సు
హాజరైన ఉమ్మడి జిల్లా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు






కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతుల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఇక ఉండదని, ధరకాస్తు చేసుకున్న 24 గంటల్లో అనుమతులు పొంది నిర్మాణాలు ప్రారంభించుకోవచ్చని పట్టణ ప్రణాళిక శాఖ అనంతపురం ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ బి.విజయ భాస్కర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మున్సిపాలిటీల పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, లైసెన్స్ ఇంజనీర్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణాలకు అనుమతుల్లో జాప్యాన్ని నిరోధిస్తూ ప్రభుత్వం కొత్తగా పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని, తద్వారా దరఖాస్తు పోర్టల్లో అప్లోడ్ చేసిన గంటల వ్యవధిలోనే అనుమతులు పొంది పనులు ప్రారంభించుకోవచ్చని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సైతం పొందవచ్చన్నారు. 18 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో గ్రౌండుతో పాటు మరో నాలుగు అంతస్తుల భవన నిర్మాణాలకు వాటి యజమానుల స్వీయ ధ్రువీకరణతో కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల నుంచి ఆన్లైన్లో అనుమతులు తీసుకొవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం సమీపంలోని లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తులు, అనుబంధ పత్రాలతోపాటు వాటిని ధ్రువీకరిస్తున్నట్లుగా అంగీకార పత్రాన్ని ఆన్లైన్ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థ పోర్టల్లో అప్లోడ్ చేయాలని, అర్జీతోపాటు అనుబంధ పత్రాలను పోర్టల్ ద్వారా పరిశీలించి అనుమతులిచ్చేలా ప్రత్యేక సాఫ్ట్వేర్ను ప్రభుత్వం రూపొందించినట్లు వెల్లడించారు. నిర్మాణం పూర్తయ్యాక, మళ్లీ ఆన్లైన్ పోర్టల్లోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. భవన నిర్మాణాలకు ఆన్లైన్లో అనుమతులు తీసుకున్నాక పనుల నిర్వహణపై పట్టణ ప్రణాళిక అధికారులు ఇప్పటివరకు చేపట్టిన పోస్ట్ వెరిఫికేషన్ పద్ధతిలో సైతం ప్రభుత్వం చట్టసరవణ చేసిందన్నారు. సర్వే రిపోర్ట్, స్థలం విలువ ఆధారిత సర్టిఫికెట్ తదితరాలు తప్పనిసరని, దీనికి విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినట్లు ఆకస్మిక తనిఖీల్లో వెల్లడైతే అనుమతులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. టెక్నికల్ పర్సన్ల పరంగా తప్పులు చేసినట్లు నిర్ధారణైతే అలాంటి వారి లైసెన్సులు ఐదేళ్ల పాటు రద్దు అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ శోభన్ బాబు, జిల్లా డీటీసీపీఓ శశిలత, నంద్యాల అసిస్టెంట్ సిటీ ప్లానర్ మూర్తి, ఆర్డీడీటీపీ టిపిఏ ఓంకార్, కూడా ఈఈ సురేష్ కుమార్, వివిధ మున్సిపాలిటీల టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, వార్డ్ ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు ఎల్.టి.పిలు పాల్గొన్నారు.

## హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సేవలు అభినందనీయం

-మాజీ రాజ్యసభ సభ్యులు వెంకటేష్





కర్నూలు, మార్చి 22 (శ్రీచక్ర): హెచ్‌డి ఎఫ్ సి బ్యాంకు వినియోగదారులకు అందిస్తున్న సేవలు అభినందించదగ్గవని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నూతన బ్రాంచ్ ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు స్థాపించిన అనతి కాలంలోనే బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజల మన్ననలు పొందిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, శాఖలను విస్తరించడం అభినందనీయమన్నారు. మన ప్రాంతంలో డిపాజిట్లు తక్కువగా, చెల్లింపులు ఎక్కువగా ఉంటాయని, అయినప్పటికీ దేశంలో వివిధ ప్రాతంలో సేకరించిన డిపాజిట్లు ఇక్కడ వ్యాపారం చేసేవారికి బ్యాంకు ద్వారా చేయూతనిస్తున్న యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే 50 లక్షల పైగా ఖాతాదారులు ఉన్నటువంటి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిబ్బంది విజయమోహన్ రెడ్డి, శశాంక్ సుందరం, వేణుగోపాల్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డి కలిసిన ఇంటలెక్చువల్ ఫోరం

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.సుబ్రహ్మణ్యం రెడ్డి





కోట మార్చి 12 (శ్రీచక్ర) : మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని వైఎస్ఆర్సీపీ ఇంటలెక్చువల్ ఫోరం-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెడ్డి బుధవారం తాడేపల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ నన్ను గుర్తించి నాకు ఇంటలెక్చువల్ ఫోరం-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా భాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగావైస్సార్సీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వై.ఈశ్వర ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో తామంతా కలిసి కష్టపడి పనిచేస్తామని,వైస్సార్సీపీ ని,తిరిగి అధికారంలోకి తీసుకుని వచ్చి మరలా జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి అయ్యేంతవరకు శాయశక్తులా కృషిచేస్తామని, అదేవిధంగా పార్టీ కోసం పని చేస్తామని తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పారని అయన తెలిపారు.

## వాటాల కోసం ఎమ్మెల్యే డిమాండ్

ఒంగోలు, మార్చి 12, ఏపీలో కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. అనవసర విషయాల్లో జోక్యం వద్దు అంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా సరే కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారు. అధినేత ఆదేశాలను పట్టించుకోవడం లేదు. తాజాగా ఓ ఎమ్మెల్యే వ్యవహార శైలి వివాదాస్పదం అవుతోంది. తన నియోజకవర్గంలో జరుగుతున్న రామాయపట్నం పోర్టు పనుల్లో తనకు వాటాలు కావాల్సిందేనని ఆ ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. అయితే అందుకు ఆ కాంట్రాక్టు సంస్థ నిరాకరించడంతో తన ప్రతాపాన్ని చూపుతున్నారు. పోర్టు నిర్మాణానికి తరలిస్తున్న కంకర, ఇసుక లారీలను అడ్డగిస్తున్నారు. తప్పుడు కేసులతో వేధింపులకు దిగుతున్నారు. ప్రతి ట్రిప్పునకు వెయ్యి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సీఎం కార్యాలయానికి చేరింది. సీఎంవో నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన ఆ ఎమ్మెల్యే వెనక్కి తగ్గడం లేదు. దందాను కొనసాగిస్తుండడం హాట్ టాపిక్ అవుతోంది. రామాయపట్నం పోర్టు నిర్మాణం పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. ఆ పరిస్థితి లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. స్వయంగా టిడిపి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సరికొత్త దందాకు దిగినట్లు టిడిపి అనుకూల మీడియాలోనే ప్రచారం ప్రారంభమైంది. పోర్టు నిర్మాణ పనుల్లో తనకు వాటా ఇవ్వాలని ఇంటూరి గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రతి మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో అందరినీ భాగస్వాములు చేయండి:కలెక్టర్ ఆనంద్



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు మార్చి 12ప్రతి మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో అందరినీ భాగస్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు .జిల్లా అంతట ప్రజా ఉద్యమం లాగా ఈ కార్యక్రమాలు జరిగేలా చూడాలన్నారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అమరావతి నుండి పదవ తరగతి పరీక్షలు, స్వచ్ఛ ఆంధ్ర ,జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్, ప్రజల సంతృప్తి ,పి 4 విధానాలపై అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను, యన్ .జీ.వోలు, స్వయం శక్తి సంఘాలు ,ప్రైవేట్ సంస్థలను భాగస్వాములు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పటిష్ఠంగా నిర్వహించాలన్నారు. పరీక్షల సమయంలో సమస్యలు ఎదురైతే తెలియ జేయడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్, రెవిన్యూ వైద్య,ఆరోగ్య సిబ్బందిని నియమించాలన్నారు..ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు,మౌలిక వసతులు తో పాటు ఒక ఏ యన్ యమ్ లను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షల నిర్వహణ లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో ఫేక్ న్యూస్ సృష్టించేవారు ,వాటిని వ్యాపింప చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఎవరికి సెల్ ఫోన్లు అనుమతి లేదని, తెలిపారు. వీలున్నంత వరకు సెల్ఫోన్ తీసుకు రావద్దని తెలిపారు. ప్రభుత్వం వైద్యశాలలు ,రెవిన్యూ ,పెన్షన్లు ,ఆలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసు కుంటుందని ,కనుక ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 24,25 తేదీలలో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో వివరించడానికి అన్ని శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేయా లన్నారు

## ఆఫ్కో(సాగరమాల) కార్యాలయం వద్ద ట్రిప్పర్ల ఓనర్లు ఆందోళన





కోట మార్చి 12 (శ్రీచక్ర) : ట్రిప్పర్ల బాడుగులు చెల్లించలేదని ఆఫ్కో(సాగరమాల)న్యూటెక్ కార్యాలయం వద్ద ట్రిప్పర్ల ఓనర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలో చంద్రశేఖరపురం వద్ద ఏర్పాటు చేసిన ఆఫ్కో కార్యాలయం వద్ద మనుబోలు,నాయుడు పేట, నెల్లూరు,శ్రీకాళహస్తి నుండి ట్రిప్పర్ల ఓనర్లకు ఆఫ్కో సంస్థ పరిధిలో గ్రీవెన్ లీవ్ సంస్థ ట్రిప్పర్లు ను ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అయితే ప్లయాష్ ఆఫ్కో కార్యాలయం ముందు ట్రిప్పర్ల ఓనర్లు విలేఖర్లు తో మాట్లాడుతూ ట్రిప్పర్ల బాడుగలను చెల్లించాలని ఆందోళన చేయడంతో సమాచారం తెలుసుకున్న కోట ఎస్ ఐ పవన్ కుమార్ ఆఫ్కో కార్యాలయం వద్దకు చేరుకుని వారితో మాట్లాడిసర్దుబాటుచేశారు అనంతరంట్రిప్పర్లు ఓనర్లు మాట్లాడుతూ ఇప్పటివరకు సాగరమాల నిర్మాణ పనులకు ఉపయోగించిన బిల్లులకు 1కోటి 30లక్షల రూపాయలును ఇవ్వాలన్నారు. ఇక్కడ ట్రిప్పర్లను బాడుగకు పెట్టి కనీసం ఫైనాన్స్ వాళ్లకు ఈ ఎమ్ ఐ కట్టలేని దారుణమైన స్థితిలో ఉన్నామని, ఇప్పటికైనా ఒప్పందం కుదుర్చుకున్న గ్రీవెన్లీవ్ సంస్థ వారు స్పందించి తమకు రావాల్సిన ట్రిప్పర్ల బకాయిలను సకాలంలో చెల్లించేవిధంగా ఏర్పాటు చేయాలనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## మినర్వా గ్రాండ్ యాజమాన్యంపై కేసు

తిరుపతి సోమవారం అర్ధరాత్రి మినర్వా గ్రాండ్ రూమ్ నెంబర్ 304 లో స్లాబ్ పెచ్చులు ఊడిన ఘటన తెలిసిందే. స్లాబ్ పెచ్చులు పడిన ఘటనలో ఇరువురు ఎన్నారై లకు గాయాలు అయ్యాయి. అమెరికాలోని చికాగోలో నివాసముంటున్న చిన్ని చిల్లకుర్తి(66) తల్లి ప్రేమలత చికిత్స జరిపించారు. తన అక్క ,తల్లికి గాయాలైనట్లు మిచిగనం (యూఎస్ఏ) లో నివాసముంటున్న రాణి తుళ్లూరు ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.

# నంద్యాలలోని ఉదయనంద హోటల్ దగ్గర నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ

**10నెలల్లోనే కూటమి ప్రభుత్వం పై ఏర్పడిన వ్యతిరేకతకి సాక్ష్యంగా నిలిచిన "యువత పోరు"**





నంద్యాల, మార్చి 12 (శ్రీచక్ర): వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో నిర్వహించిన "యువత పోరు" కార్యక్రమం ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి,మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ బుధవారం నంద్యాల జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో " యువత పోరు " కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి, నందికొట్కూరు ఇన్చార్జి డా.దార సుదీర్, జిల్లా పరిషత్ చైర్మన్ ఏర్రబోతుల పాపిరెడ్డి, భూమా కిషోర్ రెడ్డి కలిసి ర్యాలీగా వెళ్లి నంద్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నంద్యాల అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు, విద్యార్థి యువజన విభాగం నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వైఎస్ఆర్సీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవతం చేశారు.

# శ్రీ ధీరేంద్ర తీర్థుల ఆరాధన మహోత్సవం




మంత్రాలయం, మార్చి12, (శ్రీచక్ర ) : కర్నాటక రాష్ట్రం హ్వాసరత్తి లో వెలిసిన శ్రీ ధీరేంద్ర తీర్థుల ఆరాధన మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ ధీరేంద్ర తీర్థుల బృందావనానికి విశేష పంచామృతాభి షేకం, పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేశారు. వెండి కవచాలు, ప్రత్యేక పూలతో అలంకరించి ప్రత్యేక హారతి ఇచ్చారు. అనంతరం భక్తులు బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు ముద్ర ధారణ, ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పండితులు సాంస్కృత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం , మార్చి 12,(శ్రీచక్ర) : సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు .బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అన్నారు .సీఎం సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదల కుటుంబాల్లో వెలుగు నింపిందన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి కింద 28 మంది గాను రూ.17,22,920 లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఎన్. రాఘవేంద్రరెడ్డి ,టీడీపీ యువ నాయకులు రఘునాథరెడ్డి, రామకృష్ణ రెడ్డిలకు శాలువా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కౌతాళం ఉలిగయ్య , పెద్దకడుబూరు నాయకులు నరవ రమాకాంత్ రెడ్డి , టిబి డ్యాం చైర్మన్ టిప్పు సుల్తాన్ , పల్లెపాడు రామిరెడ్డి , బసలదొడ్డి ఈరన్న వెంకటవతి రాజ్ కోసిగి నర్సిరెడ్డి , నాలుగు మండలాల , కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల సభ్యులతో ఎం ఎస్ ఎం ఈ ల ఏర్పాటుకు డీపీఆర్ లు రూపొందించాలి

**ప్రభుత్వ సేవలకు సంబంధించి లబ్ధిదారుల్లో సంతృప్తి ఉండాలి**
**స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**





కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): మహిళా సంఘాల సభ్యులతో ఎం ఎస్ ఎమ్ ఈ ల ఏర్పాటుకు డీపీఆర్ లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని శాఖల అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు..ఆయా శాఖల సమీక్షల్లో భాగంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మహిళా సంఘాల సభ్యులు 50 లేదా వంద మందితో క్లస్టర్ లుగా రూపొందించి, వారితో ఓర్వకల్లు ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు లో ఎం ఎస్ ఎమ్ ఈ లు ఏర్పాటు చేయించాలని ఏపీఐఐసీ జడ్ఎం, మెప్మా పీడీ, డిఆర్డిఏ పిడి, ఇండస్ట్రీస్ జిఎంను కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు వారం లోపు డీపీఆర్ లను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.. తడకనపల్లి కోవా తయారీదారులు, జూట్ బ్యాగ్ ఉత్పత్తులు చేసే వారు తదితర సంఘాల మహిళలను గుర్తించి, ఇందుకోసం ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఏపీఐఐసీ ద్వారా వీరికి సరిపడినంత భూమిని కేటాయించి, షాపులు నిర్మించడం జరుగుతుందన్నారు.. అలాగే ఉత్పత్తుల మార్కెటింగ్ కు కంపెనీలను టైఅప్ చేస్తామని, పీఎంఈజీపి, ముద్ర తదితర పథకాల ద్వారా రుణాలను ఇప్పించి, వారికి తగిన సహకారం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సర్వీసులు,సర్వే, పౌర సరఫరాలు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవలు తదితర అంశాల్లో లబ్ధిదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని, ఆయా శాఖలకు సంబంధించి డేటా తీసుకుని, వ్యతిరేకత అంశాల్లో తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ సేవలకు సంబంధించి లబ్ధిదారుల్లో సంతృప్తి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు..స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు, మార్కెట్ యార్డులు, రైతు బజార్లు, అంగన్వాడీ కేంద్రాలు, పారిశ్రామిక సంస్థలు తదితర ప్రాంతాల్లో ఈ నెల మూడో శనివారం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి శాఖల వారీగా కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్ధారించారని, ఆ మేరకు వాటికి ర్యాంకింగ్ లు ఇస్తారని కలెక్టర్ తెలిపారు..చర్యలు తీసుకున్న వివరాలను యాప్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ శాఖల సమీక్షలో భాగంగా వచ్చే ఏడాదికి లక్ష్యం గా నిర్దేశించిన 64 వేల ఎకరాలకు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేలా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశించారు..అలాగే నిర్దేశించిన లక్ష్యం 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ఏపీఎంఐపీకి సంబంధించి, మంజూరు ఉత్తర్వులు జారీ చేసినవారికి డ్రిప్పు పరికరాల ఇన్స్టలేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. జలవనరుల శాఖకు సంబంధించి జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు,చేపట్టాల్సిన ప్రాజెక్టులు, ఆయకట్టు వివరాలు, సాగు, తాగునీటి అవసరాలు, కేటాయించిన బడ్జెట్, ఖర్చు తదితర పూర్తి వివరాలతో సమగ్రమైన నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ జలవనరుల శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. ఎన్ ఆర్ ఈ జి ఎస్ సంబంధించి మార్చి నెలాఖరుకు నిర్దేశించిన పని దినాల లక్ష్యాన్ని కచ్చితంగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలాఖరున నిర్వహించనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్కు ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను సిపిఓ కు అందజేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.. బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఓ హిమ ప్రభాకర రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రం హోం, ఎంఎస్ఎంఈ, పి4 సర్వే లను త్వరితగతిన పూర్తి చేయాలి

**రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని వారం లోపు పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వర్క్ ఫ్రం హోం, ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపీడీవోలను ఆదేశించారు. బుధవారం ఉదయం వర్క్ ఫ్రమ్ హోం సర్వే, పి 4 సర్వే, ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే తదితర అంశాలపై మండల స్పెషల్ అధికారులతో, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్ లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పలు కార్యక్రమాలకు సంబంధించి సర్వే లు నిర్వహించడం జరుగుతోందని నిర్దేశించిన గడువులోపు వాటిని పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.. డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు ఆయా డివిజన్లకు సంబంధించి ఎంపీడీవోలు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సమీక్షలు నిర్వహించి, వేగవంతంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోం కి సంబంధించిన సర్వే లో జిల్లా వెనుకబడి ఉందని, సర్వేను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు..కర్నూలు అర్బన్ లో లక్షా 30 వేలు పెండింగ్ లో ఉన్నాయని, అలాగే కౌతాళం, హోళగుంద, తుగ్గలి , పెద్దకడుబూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే కి సంబంధించి గత వారంలో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో వచ్చే వారం నాటికి సర్వేను పూర్తి చేయాలని చెప్పామని, ఆ మేరకు పత్తికొండ, మద్దికెర, కర్నూల్ అర్బన్ , హాలహర్వి, చిప్పగిరి, గూడూరు, ఆలూరు మండలాలు, ఆదోని అర్బన్ మున్సిపాలిటీ ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే ను 100 శాతం పూర్తి చేశారని కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు.. కౌతాళం, గోనెగండ్ల మండలాల్లో ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే లో పూర్తిగా వెనుకబడి ఉండడం తో ఎంపిడిఓ ల పని తీరు పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 నెలల నుండి చెబుతున్నప్పటికీ కూడా నిర్లక్ష్యంతో ఉన్నారని, సంబంధిత ఎంపిడిఓ ల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు. పి 4 సర్వే 98 శాతం వరకు పూర్తయిందని, బాగా చేశారని ఎంపిడిఓ లను కలెక్టర్ అభినందిస్తూ, ఇందులో కూడా కౌతాళం మండలాలు వెనుకబడి ఉందన్నారు.. మిస్సింగ్ సిటిజన్స్ కి సంబంధించి 95 శాతం చేశారని, ఇందులో కూడా కౌతాళం, ఆదోని, హోళగుంద, చిప్పగిరి, మంత్రాలయం, పత్తికొండ, పెద్ద కడుబూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని, సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని అంశాల్లో కౌతాళం మండలం వెనుకబడి ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ ను ప్రశ్నిస్తూ, నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు..సిటిజన్ ఈ కెవైసి లో జిల్లా చాలా వెనుకబడి ఉందని, కర్నూలు అర్బన్, ఆదోని అర్బన్ లో ఎక్కువ పెండింగ్ లో ఉందని, 20 వ తేది లోపు పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఆధార్ వెరిఫికేషన్ లో ఆదోని, కోసిగి, పెద్ద కడుబూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు .. ఆధార్ ఎన్రోల్మెంట్ లో కూడా కర్నూల్, ఆదోని అర్బన్ లో ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన ఎన్రోల్మెంట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని వారం లోపు పూర్తి చేయాలని కలెక్టర్ తహశీల్దార్ లను ఆదేశించారు. ఓర్వకల్లు, కృష్ణగిరి మండలాలో ఎక్కువ శాతం పెండింగ్ లో ఉన్నాయని, సంబంధిత మండలాల తహసిల్దార్లతో మాట్లాడుతూ వెంటనే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు... రీ ఓపెన్ అయిన గ్రీవెన్స్ లు క ఎక్కువ శాతం ఆదోని సబ్ కలెక్టర్ , కర్నూలు ఆర్డీఓ వద్ద పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు..అలాగే రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.1.00 లక్ష అదనపు ఆర్థిక సహాయం:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ లబ్దిదారులకు అందచేయనున్న అదనపు ఆర్థిక సహాయం అంశంపై కలెక్టర్ విలేకర్ల సమావేశంలో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి డిసెంబర్ 10, 2024 తర్వాత నిర్మాణంలో పురోగతి లో ఉన్న ఇళ్లకు సంబంధించిన లబ్దిదారులకు అదనపు ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ . ఆర్టీ నెం .09 తేదీ 10-03-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు...ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు, పివిటీజీలకు రూ.1.00 లక్ష అదనపు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో హౌసింగ్ కింద 39 వేల వరకు ఇళ్లను మంజూరు కాగా, ఇందులో 22 వేల 590 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు...ఇంకా 16 వేల 91 ఇళ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.. హౌసింగ్ పథకం కింద 9 వేల 446 మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ లబ్దిదారులు ఉన్నారని, ఇందులో 4 వేల 28 మంది ఎస్సీ లు, 5 వేల 170 మంది బీసీ లు, 248 మంది ఎస్టీ లు ఉన్నారన్నారు.. జిల్లాలో ఎస్సీ, బిసి లకు అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు అదనంగా 75 వేల రూపాయలు, పివిటిజి లకు అదనంగా లక్ష రూపాయలు ఇవ్వడం ద్వారా జిల్లాలో అదనంగా 47.85 కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు... మరో 2 రోజుల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు, హౌసింగ్ ఇన్చార్జి లు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సాయం గురించి వివరిస్తారన్నారు.. వారందరికీ కూడా మరల ఎఫ్ టీ ఓ జెనరేట్ చేసి హౌసింగ్ పథకం కింద అదనపు ఆర్థిక సహాయం అందచేస్తారన్నారు.. డిసెంబర్ 10, 2024 నాటికి ప్రోగ్రెస్ లో ఉన్న ఇళ్ళ నిర్మాణ లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సాయం వర్తిస్తుందన్నారు.. జిల్లాలో బేస్మెంట్ లెవెల్ లో 7 వేల 900 మంది ఇళ్ళు ఉన్నాయని, ఎల్ ఎల్ లో 1000 ఇళ్ళు, రూఫ్ లెవెల్ లో 1500 ఇళ్ళు, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని, వివిధ కారణాల వల్ల ఇళ్ళ నిర్మాణాలు ఆగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అందించే అదనపు ఆర్థిక సాయాన్ని వినియోగించుకుని ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ గృహ లబ్దిదారులకు విజ్ఞప్తి చేశారు.. ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇప్పటివరకు 39 వేల వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు..ఇళ్ళ స్థలం, ఇల్లు మంజూరు కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో హౌసింగ్ పిడి అజయ్ కుమార్ పాల్గొన్నారు..



# రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్నూలు పోలీసులు

కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు6గ్రామాలలోరాత్రిబస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుతపరిస్థితులపైఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపట్ల కఠిన చర్యలుతీసుకుంటామని, గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు, డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితులకాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలుతమవంతుభాద్యతగాఎటువంటిఅవాంచనీయసంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు.అదేవిధంగాయువతచెడువ్యాసనాలకు లోను కాకుండా మీ కుటుంబాలకుతోడుగాఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామాలలోని ప్రజలు యువత, పోలీసులు తదితరులు పాల్గొన్నారు



# వైసీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ



రామచంద్రపురం, మార్చి 12(శ్రీచక్ర) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులతో కలిసి జెండాఆవిష్కరించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పట్టణ కన్వీనర్ గాదం శెట్టి శ్రీధర్ , రామచంద్రపురం మండల ఎంపీపీ అంబాటి భవాని , రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి , వైస్ చైర్మన్ కొలమూరి శివాజీ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు , మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యువత పోరు కోసం తరలివెళ్ళిన కాజులూరు వైసీపీ శ్రేణులు

### పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేసిన ఇంచార్జి సూర్యప్రకాశ






కాజులూరు, మార్చి 12(శ్రీచక్ర) పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు తలపెట్టిన ఫీజు ఫోరు కార్యక్రమాని కాజులూరు మండలం నుండి పలువురు వైసీపీ శ్రేణులు బుధవారం బయలుదేరి వెళ్ళారు. ముందుగా నియోజకవర్గానికి చెందిన ద్రాక్షారామం చేరుకున్న వైసిపి శ్రేణులు రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి, కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ చేతులు మీదుగా పార్టీ శ్రేణులు సమక్షంలో కేక్ కట్ చేసి అనంతరం అక్కడ నుండి మోటారు బైకులుపై ర్యాలీగా బయలుదేరి వెంకటాయపాలెం, కుందూరు, గంగవరం, కోటిపల్లి మీదుగా రేవు దాటి ముక్తేశ్వరం మీదుగా అమలాపురం తరలివెళ్లారు. అనంతం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ ప్రముఖులు, ఆపార్టీ శ్రేణులలతో కలిసి తమ డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో కాజులూరు మండల కన్వీనర్ పిల్లి కృష్ణమూర్తి, చొల్లంగి వెంకటరమణ, పితాని సుబ్రహ్మణ్యం, పృథ్వీ, చిన్నారీ,పోతురాజు బాబూరావు,పాలిక వీరబాబు,ఎం.వి.వి సత్యనారాయణ, సువారి గోవిందు, గంజాం సూరిబాబు, తదితరులు పాల్గొని వెళ్ళారు.

## కోడిపందాలపై పోలీసుల దాడులు

శ్రీ చక్ర ప్రతినిధి దక్కిలి మార్చి 12దక్కిలి మండలం ఆల్తూరుపాడు గ్రామ శివారు అటవి ప్రాంతంలో బుధవారం నాడు కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దక్కిలి మండలం ఎస్ఐ మోర్ల శివశంకర్ రావు తన సిబ్బందితో కలిసి దాడులు చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, దక్కిలి మండలం అల్తూరు పాడు గ్రామ శివారు అటవీ ప్రాంతం లో,కొంతమంది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారని తెలిసి దాడులు చేశామని అన్నారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులు, అదేవిదంగా మూడు కోడిపుంజులు, దాంతో పాటు,8150/- రూపాయల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు,, మూడు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగిందన్నారు.వీరందరిపై గేమింగ్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా మండల పరిధిలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై శివ శంకర్ రావు హెచ్చరించారు



# జిల్లాలోని రైతులు అధిక ఆదాయం పొందేందుకు పూల సాగుపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం మార్చి 12 (శ్రీచక్ర )బుధవారం జువ్వలపాలెం రోడ్డు ఆనంద ఇన్ హొటల్ నందు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పూలసాగు ఉద్యాన విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన సదస్సులో రైతులకు శిక్షణ తరగతుల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత పూల ప్రదర్శనను తిలకించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సింగపూర్, మలేషియా దేశాలతో పాటు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, రాయలసీమ, కడియం పూల సాగుకు ప్రసిద్ధిగాంచడంతోపాటు, అక్కడి రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారు అన్నారు. జిల్లాలో ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పూల్ మకాన్ సాగుకు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని పెనుగొండ, సిద్ధాంతం ప్రాంతాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారని, అలాగే జిల్లాలో పువ్వుల సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించి రైతులను అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. పూల సాగుకు ప్రాథమిక పెట్టుబడి కొంత ఎక్కువగా ఉన్న పువ్వులు కోతకు వస్తే అధిక ఆదాయాన్ని పొందుతారన్నారు. పూల సాగుకు పెట్టుబడిగా టర్మ్ లోన్స్ 5 సంవత్సరాలు అనంతరం చెల్లించేలా అందజేయడం జరుగుతుందని, అలాగే నా బార్డు, డిఆర్డిఏ రుణాలుతో పాటు, ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మల్లె తోట సాగుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డెకరేటివ్ ఫ్లవర్స్ కు దేశ, విదేశాలలో మంచి గిరాకీ ఉందని, పెరవలి మండలం కాపవరంలో ఐదు ఎకరాలలో ఆర్కిడ్ ఫ్లవర్స్ సాగు విజయవంతంగా చేస్తున్నారని, నేను కూడా స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఒక్కొక్క పువ్వు సుమారు రూ.30/- నండి రూ.150/- వరకు ధర పలుతోందని, అంతకన్నా ఎక్కువ ధర పలికే పువ్వులు కూడా ఉన్నాయన్నారు. పాలి హౌస్ షేడ్స్ లో ఈ పువ్వుల సాగును చెప్పటాల్సి ఉందన్నారు. పూలు సాగుకు తక్కువలో తక్కువ 10 సెంట్లు నుండి ఒక ఎకరం వరకు సాగు చేసుకోవచ్చని, దశల వారి సాగును పెంచుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎక్స్పోజర్ విజిట్స్ ను ఏర్పాటు చేయాలని, రైతులను కలిసి అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. పువ్వులు సాగు అధిక ఆదాయంతో పాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలుగచేస్తాయని, సాగుదారులకు సంతృప్తినిస్తాయన్నారు. ప్రపంచంలో పూల సాగులో భారతదేశం రెండవ స్థానంలోను, చైనా మొదటి స్థానంలోను ఉన్నాయన్నారు. మన దేశంలో 2,85,000 హెక్టార్లలో పూల సాగు జరుగుతుందన్నారు. ప్రపంచంలో 35 శాతం పూల సాగు భారతదేశంలో ఉన్నదని తెలిపారు. తమిళనాడులో 21%, కర్నాటకలో 16%, ఆంధ్రప్రదేశ్ 14% పూల సాగు చేస్తున్నారన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ 19,000 హెక్టార్లలో పూల సాగు చేస్తూ 3 వ స్థానంలో ఉన్నదన్నారు. జిల్లాలో ప్రస్తుతం పూల సాగును రైతులు తక్కువ స్థాయిలో చేపట్టడం జరిగిందని, మన జిల్లా వాతావరణం, నేలలు, పుష్కలమైన సాగునీరు పులసాగుకు అనువైనవన్నారు. ప్రభుత్వము పెద్ద ఎత్తున పూలసాగును ప్రోత్సహిస్తున్నదన్నారు. మన జిల్లాలో 2 లక్షల హెక్టార్లు సాగు భూమిలో 1.20 లక్షల హెక్టర్లు వరి సాగు ఉన్నది. 50,000 హెక్టార్లలో ఆక్వా చెరువులు ఉన్నాయని తెలిపారు. ఇతర వ్యవసాయ పంటలు పోను 15,000 హెక్టార్లలో మాత్రమే ఉద్యాన పంటల సాగు ఉన్నదన్నారు. జిల్లాలో రైతులు అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటల వైపు పంట మార్పిడి చేయాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల కొరకు సాగు భూమి లభ్యత తక్కువ ఉన్న కారణంగ తక్కువ విస్తీర్ణంలో చేపట్టి పాలి హౌస్ విదానం ద్వారా హై వాల్యూ క్రాప్స్ ని పండించాలని సూచించారు. పాలి హౌస్ సాగులో బహిరంగ సాగు కంటే మూడు రేట్లు దిగుబడులు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నదన్నారు. పాలి హౌస్ ద్వారా క్యాప్సికమ్, బ్రిటిష్ కుకుంబర్, జెర్బరా, ఆర్కిడ్ వంటి అధిక విలువ గల కూరగాయలు మరియు పూల సాగును చేపట్టి లాభాలను పొందవచ్చు అన్నారు. పాలి హౌస్ నిర్మాణానికి అయ్యే ఖర్చులో 50% రాయితీగా గరిష్టంగా ఎకరానికి రూ.16.00 లక్షల రాయితీ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పాలి హౌస్ లో పూలు మరియు కూరగాయల పంటల సాగుకు ఎకరానికి గరిష్టంగా రూ.5.00 లక్షల రాయితీ సదుపాయం వుందని తెలిపారు. అవకాశాన్ని అభ్యుదయ రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.తొలుత పూల సాగు పై కెవికె హెడ్ డా.మల్లికార్జున్, డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ డాక్టర్ డివిఎస్ రాజు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పూల సాగుకు ఉన్న అవకాశాలు, దేశ విదేశాల్లో మార్కెటింగ్ వంటివాటిపై కార్యక్రమంలో వివరించారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్ దేవానంద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, నాబార్డ్ డీడీఎం టి.అనిల్ కాంత్, ఉండి కెవికె హెడ్ అండ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున్, కడియం మండలం వేమగిరి రీజనల్ సెంటర్ డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డివిఎస్ రాజు, హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి, కొవ్వూరు హార్టికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, సైంటిస్ట్ డాక్టర్ వి.శివకుమార్, వేమగిరి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రాంపాల్, రైతులు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు

**ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి..జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





తణుకు (వేల్పూరు): మార్చి 12, ( శ్రీ చక్ర)ఎస్టీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాలలో ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాడ తెలిపారు.బుధవారం తణుకు మండలం వేల్పూరు లేవుట్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి, గృహ నిర్మాణాలు చేపట్టినవి ఎన్ని, చేపట్టాల్సినవి ఎన్ని, ప్రారంభించి పునాది దశలో ఉన్నవి ఎన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ఉన్నారు, వారికి చేపట్టిన గృహ నిర్మాణాలు ఏఏ దశల్లో ఉన్నాయి ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీలోని బీసీ లబ్ధిదారు నల్లి అన్నపూర్ణ,ఎస్సీ లబ్ధిదారు పంతగాని మంగ, తదితర లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి గృహ నిర్మాణా లకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక లబ్ధిని వివరించారు. పీఎంఏవై గ్రామీణ్, అర్బన్ లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు గృహ నిర్మాణాలకు అదనంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 18,340 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సిలు 12,362, ఎస్సీలు 5,593, ఎస్టీలు 385 లబ్దిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ ఇండ్లు మంజూరైన వివిధ దశలలో లో ఉన్న లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగినదన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమ్యూనిటీ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గృహ నిర్మాణ శాఖ అధికారులు కూడా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటిస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమిషనర్లను సంప్రదించాలన్నారు. కావున లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈ ఈ ఎం.శ్రీనివాస్. డిఈ కే కే డి టి ప్రసాద్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

# 53 స్మార్ట్ ఫోన్లు రికవరీ బాధితులకు అందజేత

## రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్ వెల్లడి






రామచంద్రపురం, మార్చి 12(శ్రీచక్ర)డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో దొంగతనానికి గురైన లక్షలాది రూపాయలు విలువైన 53 స్మార్ట్ ఫోన్లను రికవరీ చేసి బాదితులకు అందజేశారు. ఈమేరకు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి సేకరించి వాటిని రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయానికి రప్పించారు. ఇటీవల సెల్ ఫోన్లను పోగొట్టుకొని సబ్ డివిజన్ పరిధిలో ఆయా పోలీస్ స్టేషన్ వద్ద ఫిర్యాదు చేసిన బాధితులను పిలిపించారు .దొంగతనం జరిగిన తర్వాత వినియోగంలో ఉన్న కొన్ని మొబైల్ ఫోన్లను ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్సైలు తమ సిబ్బంది సహకారంతో ఫోన్ ట్రాకింగ్ ద్వారా కనిపెట్టి, గత వార రోజుల నుంచి రికవరీ చేసారు. ఈమేరకుబుధవారండిఎస్పి రఘువీర్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. అనంతరం ఇటీవల కాలంలో సెల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులందరికీ సమాచారం అందజేసి వారు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసులు మీడియా సమక్షంలో అందజేశారు ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ, మండపేట రూరల్ సిఐ పి. దొర రాజు, మండపేట పట్టణ సిఐ సురేష్ బాబు, రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు, రాయవరం ఎస్సై డి. సురేష్ బాబు, పామర్రు ఎస్సై జానీ భాషా, మండపేట రూరల్ బుజ్జిబాబు, మండపేట పట్టణ ఎస్సై ఎ. శాస్త్రి, ద్రాక్షారామ ఎస్సై ఎం. లక్ష్మణ్ పాల్గొన్నారు



# టైలరింగ్లో శిక్షణకు 22లోపు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

## మున్సిపల్ కమిషనర్ నాయుడు.

రామచంద్రపురం, మార్చి 12( శ్రీచక్ర):బిసి కార్పొరేషన్, ఈ డబ్ల్యు ఎస్ ,డిపార్టుమెంట్, సంయుక్తంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల మహిళలకు భవిష్యత్తు భరోసా పెంచేలా స్వయం ఉపాధికోసంటైలరింగ్లో శిక్షణ ఇవ్వనున్నట్లు రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు .ఇందుకోసంఈనెల22వ లోపు సమీపసచివాలయంలో గాని ఈ-సేవలోగానిఆన్లైన్రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. బిసీ సామాజిక వర్గం తోపాటు ఈడబ్ల్యూఎస్ లో ఆర్యవైశ్య, రెడ్డి, క్షత్రియ,బ్రాహ్మిణ ఇబిసి సామాజక, కాపు కార్పొరేషన్, కాపు సామాజిక వర్గానికి చెందిన కాపు, తెలగ బలిజ, ఒంటరి చెందిన మహిళలకు భవిష్యత్తు యొక్క భరోసా పెంచేలా స్వయం ఉపాధి పథకం క్రిందటైలరింగ్ల నిష్ణాన్నితులైన వారు లేదా నేర్చుకుంటున్న వారితో45 లేదా 60 లేదా 90 రోజులలో శిక్షణ ఇచ్చి అనంతరం కుట్టు మిషన్ ఇచ్చేందుకు. నియోజికవర్గంలోఆయామండల మున్సిపాలిటీలలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవ సంధర్భముగా శిక్షణ కేంద్రములు ప్రారంభించారు. ఇందులో భాగంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 13 మార్చి 2025

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



కోట మార్చి 12 (శ్రీచక్ర): రానున్న పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని గోవిందపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సరస్వతి పూజా కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులకు ఈనెల 17వ తేదీన జరగబోవు పదవ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి అధ్యక్షతన, తిరుపతి పార్లమెంటు ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనోక్,కొత్తపట్నం పంచాయతీ టీడీపి బిసి బీసీ నాయకులు చెన్నపట్నం శీనయ్య,దక్షాది బాబు, ఆధ్వర్యంలో దాతలు మంజు ఫ్యాన్సీ దేవి సింగ్,ఆర్.నగేష్,సహాయ సహకారాలతో ఆయా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్,స్కేల్,పెన్సిల్,పెన్స్, ఎరేజర్,షార్ప్నర్ లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు మురళి మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు, భవిష్యత్ తరాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన ప్రియమైన విద్యార్థిని,విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రస్తుతం చదువుకున్న స్కూల్లోనే మేము గెస్ట్ లుగా రావడం మాకు చాలా సంతోషంగా ఉందని,విద్యార్థులను గురువుల పట్ల విధేయతతో ఉంటూ,వారి నుంచి మంచి విషయాలు తెలుసుకుని మీ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని తెలిపారు.ఇంతకుముందు స్కూల్లో ఉపాధ్యాయులు కొరత ఉందని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ దృష్టి కి తీసుకువెళ్లడంతో తక్షణమే ఎమ్మెల్యే స్పందించి ఒక వాలంటరీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా పాఠశాల కు ప్రహరీ గోడ కూడా ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టికి తీసుకుని పోవడం జరిగింది.అంతేకాకుండా త్వరలోనే వాటి పని కూడా మొదలు పెడతారని తెలిపారు.ఈ పాఠశాలకు ఏవైనా సహాయ,సహకారాలు కావాలంటే తమకు తెలియజేస్తే ఆయా విషయాన్ని ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లి దానిని పరిష్కరిస్తామని తెలిపారు.ఎగ్జామ్ బాగా రాసి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ టెన్త్ క్లాస్ పిల్లలకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ టి.కర్లపూడి దిలీప్ కుమార్,ఎస్ కే.షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# కోట లో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం




కోటమార్చి12 (శ్రీ చక్ర) : 2029 లో అధికారం చేపట్టడమే ఏకైక లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టించి పని చేయాలని వైసీపీ కోట మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి,చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని స్థానిక కోట క్రాస్ రోడ్డు వద్ద ఉన్న దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అయితే ఈ కార్యక్రమం 15వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అందరకి పంచి పెట్టారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రజలు నానారకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా కష్టపడి పండించిన ధాన్యంకు సరైన రేట్లు లేక రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పగాటి.సంపత్ కుమార్ రెడ్డి,చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డీ, దేవారెడ్డి నాగూర్ రెడ్డి,సన్నారెడ్డి చెంచు రాఘవ రెడ్డి,కోట మండల వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పామల సురేంద్ర,జెడ్పిటిసి కోటయ్య,మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్,నేదురుమల్లి.హరీష్ రెడ్డి,వాకాడు ఏఎమ్ సి డైరెక్టర్ మస్తాన్,వలిపి శ్రీనివాసులు,పల్లెమల్లు విజయసారధి రెడ్డి,వేమారెడ్డి షనీల్ రెడ్డి,పాదర్తి. రాధాకృష్ణా రెడ్డి,మధు రెడ్డి, సుధీర్ రెడ్డి,నరమాల వెంకట రమణయ్య,జిల్లా కార్యదర్శి పి.రాజారెడ్డి,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, మార్చి 12కలెక్టరేట్ ఆవరణలోని గోల్డెన్ జూబ్లీ హాల్లో నెల్లూరు జిల్లా రెవెన్యూ, స్టాటిస్టికల్, సర్వే ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రారంభించారు. బుధవారం ఉదయం గోల్డెన్జూబ్లీ హాలు భవనం పైఅంతస్తులో ఆధునీకరించిన గదిలో సొసైటీ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. తొలుత జిల్లా కలెక్టర్‌కు రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, సొసైటీ అధ్యక్షులు చొప్పా రవీంద్రబాబు, గౌరవ సలహాదారు దూబగుంట మధుసూదనశర్మ, కార్యదర్శి శేషయ్య, కోశాధికారి ఆర్. శ్రీనివాసులు, డైరెక్టర్లు వై నాగశేఖర్, శ్యామ్ కు మార్, సూర్యనారాయణ, జయంజయరావు, సతీష్ కుమార్, ఈశ్వరమ్మ, రిటైర్డ్ రెవెన్యూ, స్టాటిస్టిక్స్ సర్వే ఉద్యోగులు పాల్గొన్నారు.




## 24 గంటల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు జమఎంత ధాన్యం అయినా కొనుగోలు చేస్తాంధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ ఆనంద్





శ్రీచక్ర ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం, మార్చి 12 ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే నగదు జమచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. బుధవారం బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల రైతుసేవా కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని ఎలా నిర్ధారిస్తారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఇప్పటివరకు సుమారు 4వేలకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించి, సకాలంలో డబ్బులు పొందాలని సూచించారు. ధాన్యం డబ్బులను 24 నుంచి 48 గంటల్లోనే జమ చేస్తున్నట్లు చెప్పారు. ధాన్యం డబ్బులు 24 గంటల్లో జమ అయిన రైతులు ప్రభుత్వం వెంటనే డబ్బులు ఇస్తుందనే ప్రచారం ముమ్మరంగా చేపట్టి మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎంపిడివో, తహశీల్దారు, వ్యవసాయాధికారి ఒక బృందంగా, మండలాల ప్రత్యేకాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టారని చెప్పారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని అన్నదాతలకు పిలుపునిచ్చారు. రైతులు జిపిఎస్ కలిగిన ట్రాక్టర్ ఒక్కటే వుందని, సరిపడ లేనందున ధాన్యం రవాణాకు ఇబ్బంది గా వుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సరిపడ జీపీఎస్ ట్రాక్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ధాన్యం నిల్వ చేసుకునేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గోడౌన్లను రైతులకు అందుబాటులో వుంచాలని డిసివో గుర్రప్పను ఆదేశించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డిఎం అర్జున్‌రావు, డిసిఓ గుర్రప్ప, ఎంపిడివో శ్రీహరి, మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతుల భూములను తప్పులు లేకుండా రీసర్వే చేపట్టండి : కలెక్టర్





శ్రీచక్ర ప్రతినిధి బుచ్చిరెడ్డిపాళెం మార్చ్ 12బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఇస్కపాలెం పంచాయతీ పల్లాపల్లి గ్రామంలో రీసర్వే ప్రక్రియను కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. పక్కాగా రైతుల భూములకు హద్దులు నిర్ధారించేందుకు రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. రీసర్వేలో ప్రభుత్వ భూముల వివరాలు, రైతుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ప్రధానం విస్తీర్ణం, రైతుల పేర్లు కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ రీ సర్వే సమాచారం మీకు అధికారులు చెప్పారా... రీసర్వేవిషయమై మీకు నోటీసులు ఇచ్చారా? మీ సమక్షంలో భూమికి కొలతలు వేసి హద్దులు చూపించారా... ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. రీసర్వే వివరాలను గ్రామసభ నిర్వహించి రైతులకు తెలియజేయాలని, ఏవైనా అభ్యంతరాలు వుంటే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సర్వే అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రీసర్వే రికార్డులను పక్కాగా నిర్వహించడం పట్ల సర్వే అధికారులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట జిల్లా సర్వేల్యాండ్‌రికార్డుల ఎడి వై నాగశేఖర్, డిఐ సత్యనారాయణ, తహశీల్దారు వెంకటేశ్వర్లు, సర్వేయర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## యువతకు నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన శిక్షణ ఇవ్వండి:జిల్లా కలెక్టర్

### ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించండి:కలెక్టర్ ఆనంద్






శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు మార్చ్ 12నియోజకవర్గ స్థాయి స్వర్ణాంధ్ర - 2047 ప్రణాళిక తయారు చేయడంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు అత్యంత శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో స్వర్ణాంధ్ర - 2047 యాక్షన్ ప్లాన్ ను నియోజకవర్గ స్థాయిలో తయారు చేసేందుకు , జి డి డి పి ( స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి) పై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు కార్యశాల ( వర్క్ షాప్ ) జిల్లా ప్రణాళిక శాఖ అధికారి నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరం 2025-26 నకు నిర్దేశించిన 15% లక్ష్యాన్ని సాధించడానికి స్థూల నియోజకవర్గ దేశీయ ఉత్పత్తి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం, ఆనందం, సంపద సృష్టి తో పాటు స్థిరమైన వృద్ధి రేటు లక్ష్యమన్నారు. నియోజక వర్గానికి ప్రత్యేకంగా అధికారుల వ్యవస్థ లేనందున మండల,జిల్లాస్థాయి విజన్ ప్లాన్ రూపొందించినట్లుగానే అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి రూపొందించిన ప్రణాళికయని, ఈ ప్రణాళిక స్థానిక అవసరాలను, భవిష్యత్తు అవసరాలను, మరియు ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ప్రాంతీయ రహదారుల విస్తరణ, రవాణా వ్యవస్థ విస్తరణ, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉండేలా చర్యలు ఉండాలన్నారు. అలాగే గ్రామీణ, పట్టణ విద్యుత్ సరఫరా మెరుగు పర్చడం, వంద శాతం విద్యుదీకరణ లక్ష్యం గా ఉండాలన్నారు. అదేవిధంగా ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెంపులో భాగంగా స్థానిక పరిశ్రమలను ప్రోత్సాహించడంతో పాటు యం ఎస్ యం ఈ లను ప్రోత్సాహించాలన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన శిక్షణ నందివ్వాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం అందించాలన్నారు. అలాగే ఆరోగ్యం, వైద్య సేవల విభాగం లో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవల విస్తరణ, పోషకాహార పెంపుదల,ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే విద్యా రంగం ఆధునికీకరణలో భాగంగా ప్రతి గ్రామంలో పాఠశాలలు, స్మార్ట్ క్లాసులు, డిజిటల్ విద్య, ఈ-లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్నేషనల్ స్థాయిలో పరిశోధన సంస్థల ఏర్పాటు తదితర అంశాలతో పాటు చెరువుల , కుంటల సంరక్షణ, పర్యావరణ హిత ఉత్పత్తుల వినియోగ ప్రోత్సాహం ఉండాలన్నారు. ఈ విధమైన సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, మౌలిక వసతుల నుండి ఆరోగ్య, విద్య, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికత, మరియు ఆర్థిక రంగాల్లో స్వల్ప, మధ్య, మరియు దీర్ఘకాల ప్రణాళికలతో అభివృద్ధి దిశగా ముందుకు సాగడం ప్రధాన ఉద్దేశ్యం గా తయారుచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు సూచించారు.ఈ కార్యశాల లో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నెల్లూరు, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు అనూష, పావని, వంశీకృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి

### జొన్నవాడలో రైతులకు అవగాహన కల్పించిన కలెక్టర్





శ్రీచక్ర ప్రతినిధి జొన్నవాడ మార్చ్ 12బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో ధాన్యాన్ని మిల్లర్లకు విక్రయిస్తున్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. బుచ్చి నుంచి నెల్లూరు వెళుతూ మార్గమధ్యలో కారు ఆపి ధాన్యం విక్రయిస్తున్న రైతులతో కలెక్టర్ ముఖాముఖీగా మాట్లాడారు. ఎందుకు ధాన్యాన్ని నేరుగా రైసుమిల్లర్లకు విక్రయిస్తున్నారని, ఎంత ధరకు ధాన్యం విక్రయిస్తున్నారని అడిగారు. ఇందుకు రైతులు బదులిస్తూ ఈక్రాప్‌లో తమ పంట నమోదు కాలేదని, 17వేలకు ఇక్కడికే వచ్చి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారని, శ్రమ తప్పుతుందని వారికే విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి విక్రయిస్తే 24 గంటల్లో డబ్బులు వస్తున్నాయని, మీరు కేవలం సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంప్రదిస్తే చాలని వారే షెడ్యూలు ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని చెప్పారు. గోతాలు, రవాణాఖర్చులు, లేబర్‌చార్జీలు కూడా ప్రభుత్వమే చెల్లించి, 24 నుంచి 48 గంటల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం డబ్బులు జమచేస్తున్నట్లు కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించుకోకుండా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు.

# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ ఆనంద్




శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు మార్చ్ 12 వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 లో పాల్గొనండి జిల్లా కలెక్టరు శ్రీ ఓ ఆనంద్ గారువికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 లో 18 నుంచి 25 సంవత్సరం వయసు గల యువతీ యువకులు పాల్గొనవలెనని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ ఓ ఆనంద్ గారు కోరారు. యువత వారి యొక్క ఆలోచనలు దేశాభివృద్ధికి వారికున్న ప్రణాళికను పంచుకోవటానికి ఈ యూత్ పార్లమెంట్ 2025 ఒక మంచి వేదిక మరియు అవకాశంగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన గోడప్రతులను కలెక్టరు వారి కార్యాలయం లో ఆవిష్కరించారు. ఆసక్తి గల యువతీ యువకులు మై భారత పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకుని వికసీత్ భారత్ పై మీ ఆలోచన ఏంటో ఒక నిమిషం వీడియోని చిత్రీకరించి, వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ నెల్లూరు నోడల్ డిస్ట్రిక్ట్ పోర్టల్ లోఅప్లోడ్ చేయవలసిందిగా తెలియజేశారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150 మందిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో మౌఖికంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై మూడు లేక నాలుగు నిమిషాలు మాట్లాడే అవకాశం కల్పిస్తారు అని అన్నారు. ప్రభుత్వం నియమించబడిన ఐదుగురు జ్యూరీ మెంబర్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు ప్రకారం పది మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు పంపించడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురిని ఎంపిక చేసి పార్లమెంటులో ప్రధానమంత్రి మోడీ గారి సమక్షంలో యువత ఆలోచన తెలియజేసుకోవడానికి జాతీయస్థాయిలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని తెలియజేశారు జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు అందరూఈఅవకాశాన్ని వినియోగించవలసిందిగా పిలుపునిచ్చారు. పూర్తి వివరాలకోసంఎన్ఎస్ఎస్సమన్వయకర్తడాక్టర్ఉదయ్‌శంకర్ అల్లం (81878 14140) మరియు నెహ్రూ యువ కేంద్ర డిస్టిక్ యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ మహేంద్రరెడ్డి (99635 33440) సంప్రదించవచ్చునని తెలియజేశారు

## ట్రాఫిక్ నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు యస్సై. సుబ్బారావు

శ్రీ చక్ర ప్రతినిధి వెంకటగిరి మార్చి 12×తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో బుధవారం నాడు సాయంత్రం, పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు.వేంకటగిరి పట్టణ యస్సై సుబ్బారావు ఆధ్వర్యంలో, ఆటో డ్రైవర్లకు మరియు ద్విచక్ర వాహనదారులకు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుబ్బారావు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులకు అదే విధంగా ఆటో డ్రైవర్లకు, పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరిగిందన్నారు, ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించిన పలు వాహన డ్రైవర్లపై జరిమానాలు విధించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రధాన రహదారుల్లో,డ్రంక్ అండ్ డ్రైవ్ అంతేకాకుండా బ్రీత్ అనలైజర్ టెస్టర్ నిర్వహించామని, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారికి పదివేల రూపాయలు చొప్పున ఆన్లైన్ జరిమానా విధించడం జరిగిందని, ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని లేనిపక్షంలో, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.


# స్పోర్ట్స్ న్యూస్

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-3కి రోహిత్ శర్మ.. మెరిసిన కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా..!

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడోస్థానానికి చేరుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో బ్యాట్‌తో రాణించిన విషయం తెలిసిందే. 76 పరుగులు చేసి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించిన హిట్‌మ్యాన్.. బుధవారం విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరాడు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ దుబాయిలో జరిగింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 41 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌తో న్యూజిలాండ్‌పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచి.. చాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను చేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్ ఒక పరుగు చేయగా.. శుభ్‌మన్ గిల్ 31 పరుగులు చేశాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్ బ్యాటింగ్ విభాగంలో టాప్-5లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం విశేషం. ఇక పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం రెండోస్థానంలో ఉన్నాడు.ఇక బౌలర్లలో టీమిండియా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా సైతం ర్యాంకింగ్స్‌లో మెరిశారు. కుల్దీప్ యాదవ్ రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరుకున్నాడు. రవీంద్ర జడేజా సైతం మూడుస్థానాలు మెరుగుపరుచుకొని పదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకకు బౌలర్ మహీష్ తీక్షణ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని ఖాతాలో 680 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రెండోస్థానంలో న్యూజిలాండ్ కెప్టెన్ మిచేల్ శాంట్నర్ ఉండగా.. కేశవ్ మహరాజ్ (సౌతాఫ్రికా), బెర్నార్డ్ మార్టినస్ స్కోల్జ్ (నమీబియా), మ్యాట్ హెన్రి (న్యూజిలాండ్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), గుడాకేష్ మోటీ (వెస్టిండీస్), షాహీన్ ఆఫ్రిది (పాకిస్తాన్) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.




## ఇండియా ఏ జట్టుతో ఇంగ్లండ్ వెళ్లనున్న కోచ్ గౌతం గంభీర్ !



న్యూఢిల్లీ: టీమిండియా మెన్స్ క్రికెట్ జట్టు కోచ్ గౌతం గంభీర్ కొత్త పాత్రను పోషించే అవకాశాలు ఉన్నాయి. ఇంగ్లండ్‌లో పర్యటన చేపట్టనున్న ఇండియా ఏ జట్టుకు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. జూన్‌లో సీనియర్ జట్టు కూడా అయిదు టెస్టుల మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ వెళ్లనున్న విషయం తెలిసిందే. అయితే దానికి ముందే ఇండియా ఏ జట్టు ఆ దేశానికి వెళ్లనున్నది. ఇండియా ఏ జట్టుకు నిర్దేశిత కోచ్ లేకపోవడం వల్ల ఆ బాధ్యతలు కూడా గంభీరే చూసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇండియా అండర్ 19 జట్టుకు కూడా గంభీరే కోచింగ్ బాధ్యతలు చేవడుతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.దుబాయ్‌లో ఇటీవల ముగిసిన చాంపియన్స్ ట్రోఫీలో ఇండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఆ జట్టుకు కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు నిర్వర్తించాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏడు నెలల్లోనే ఐసీసీ ట్రోఫీని సాధించిన కోచ్‌గా గంభీర్ రికార్డు సొంతం చేసుకున్నాడు. సాధారణంగా ఇండియా ఏ, లేదా అండర్ 19 జట్లకు.. నేషనల్ క్రికెట్ అకాడమి డైరెక్టర్లు కోచ్ పాత్రను పోషిస్తుంటారు. ఒకవేళ గంభీర్ కనుక ఆ టూర్‌కు అబ్జర్వర్‌గా వెళ్తే, అప్పుడు వీవీఎస్ లక్ష్మణ్ .. ఇండియా ఏ జట్టుకు ప్రధాన కోచ్‌గా కొనసాగే అవకాశాలు ఉన్నాయి.రిజర్వ్ ఆటగాళ్లను గుర్తించే ప్రక్రియలో గంభీర్ .. ఇండియా ఏ టూర్‌కు వెళ్తారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆస్ట్రేలియా టూర్ నుంచి వచ్చిన తర్వాత బీసీసీఐతో ఈ అంశంపై గంభీర్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇండియా ఏ జట్టు ఆటగాళ్లను గంభీర్ పరీక్షించనున్నాడు. ఇండియా ఏ జట్టుతో వీలైనన్ని టూర్లు చేపట్టాలని బీసీసీఐని గంభీర్ కోరినట్లు కూడా తెలుస్తోంది.

## హాట్‌టాపిక్‌గా హార్దిక్ వాచ్ ధర.. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్‌మనీతో సమానంగా..

భారత క్రికెటర్ల సంపాదన ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అదే అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ లో సక్సెస్ అయిన ప్లేయర్ల సంపాదన అయితే అంతకుమించి ఉంటుంది. వాళ్లంతా అత్యంత లగ్జరీ లైఫ్ స్టైల్ తో జీవనం కొనసాగిస్తుంటారు. అలా టీమిండియా స్టార్ క్రికెటర్లలో స్టైల్ అండ్ ఫ్యాషన్ కు కేరాఫ్ అడ్రెస్ గా నిలిచిన వారిలో హార్దిక్ పాండ్య ఒకడు. టాప్ టు బాటమ్.. ధరించే డ్రెస్, కళ్లజోడు, వాచ్ నుంచి షూస్ వరకు అన్నీ లగ్జరీ బ్రాండ్ వాటినే ధరిస్తూ వార్తల్లో నిలుస్తుంటుంటాడు.అయితే తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్ ధరించిన వాచ్ ధర సోషల్ మీడియాలో షాకింగ్ గా మారింది. ఏకంగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రైజ్‌మనీతో సమానంగా ఉంటుందని తెలిసింది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో హార్దిక్ బౌలింగ్ తో పాటు అతడి చేతి మణికట్టుకు ఉన్న వాచ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రికెట్ అభిమానుల అందరి కళ్లు దానిపైనే పడ్డాయి. ఎందుకంటే అతడు రిచర్డ్ మిల్లె ఖీఓ27-04 రఫెల్ నాదల్ టూర్బిల్లాన్ వాచ్ ధరించాడు. ఇండియన్ హోరోలజీ ప్రకారం.. హార్దిక్ వాచ్ రిటైల్ ప్రైజ్ రూ.9.15 కోట్లు. కానీ ఇప్పుడు దాని విలువ రూ.18-21 కోట్లు ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ విజేతలుగా నిలిచిన భారత జట్టుకు రూ.20 కోట్లు అందించారని సమాచారం. అంటే ప్రైజ్‌మనీతో సమానంగా హార్దిక్ పాండ్య వాచ్ ధర ఉంది. అందుకే ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఛాంపియన్స్ ట్రోఫీలో అటు బ్యాటుతోనూ ఇటు బంతితోనూ కీలకంగా వ్యవహరించాడు. ఐదు మ్యాచుల్లో నాలుగు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో, న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అద్భుతంగా ఫినిషర్ పాత్ర పోషించాడు.




## 'బుమ్రా కెరీర్ ఓవర్.. ఇక అదే రిపీట్ అయితే బ్యాగ్ సర్దుకోవాల్సిందే'

గాయం కారణంగా రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో బుమ్రా పాల్గొనలేదన్న సంగతి తెలిసిందే. మరో పది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్ లోని తొలి రెండు వారాల్లోనూ అతడు పాల్గొనడం అనుమానమేనని మాటలు వినిపిస్తున్నాయి. అలానే అతడు జూన్ లో ఇంగ్లాండ్ తో జరగబోయే ఐదు మ్యాచుల టెస్ట్ సిరిస్ లోనూ పాల్గొనడం అనుమానంగానే మారింది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ స్టార్ షేన్ బాండ్ కీలక వ్యాఖ్యలు చేశాడు."బుమ్రా సిడ్నీ టెస్ట్ సమయంలో స్కానింగ్ కు వెళ్లినప్పుడు అతడు మళ్లీ గాయపడతాడని అనుకున్నాను. ఎందుకంటే అప్పటికే అతడి వెన్నుముకలో గాయంతో చికిత్స తీసుకుంటున్నాడు. దీంతో అతడు ఛాంపియన్స్ ట్రోఫీ సిరీస్ లో ఆడడని అనుకున్నాను. అదే జరిగింది. ప్రస్తుతం అతడు గాయం నుంచి కోలుకుంటున్నాడని వార్తలు వస్తున్నాయి. బుమ్రా మళ్లీ సాధరణ స్థితికి వస్తాడని అంటున్నారు. కానీ నాకు అనుభవంతో చెబుతున్నాను.. అతడు మరోసారి గాయపడి సర్జరీ చేయించుకుంటే, అతడి క్రికెట్ కెరీర్ ముగిసినట్టే."""ఎందుకంటే ఒకే చోటు రెండు సర్జరీలు చేయించుకుంటే, దాని నుంచి కోలుకోవడం కష్టం. కాబట్టి బీసీసీఐ.. బుమ్రాను జాగ్రత్తగా హ్యాండిల్ చేయాలి. వరుసగా రెండు టెస్ట్ మ్యాచులు కన్నా ఎక్కువ ఆడనివ్వకూడదు. అతడిని జాగ్రత్తగా చూసుకోండి. బుమ్రా 2027 వరల్డ్ కప్ వరకు ఆడాలనుకుంటే, అతడిని ఎక్కువ టెస్టుల్లో ఆడనివ్వకూడదు. ఉదాహరణకు, ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్ జరిగితే, అందులో మూడు మ్యాచులు మాత్రమే అతడిని ఆడిపించాలి. వన్డే క్రికెట్ లో వారానికి మూడు మ్యాచులు ఉంటే.. అతడి చేత మ్యాక్సిమమ్ 30 ఓవర్లు మాత్రమే వేయిచాలి.



## రోహిత్‌కు ఆ అర్హత ఉంది.. ఆసీస్ మాజీ కెప్టెన్



టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. తొమ్మిది నెలల వ్యవధిలో భారత్‌కు రెండు ఐసిసి ట్రోఫీలు అందించాడు. అయితే ఈ సందర్భంగా రోహిత్‌పై ప్రశంసల వర్షం కురుస్తుంటే.. కొందరు మాత్రం అతని ఫిట్‌నెస్, ఫామ్‌పై విమర్శలు చేస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ విజయం తర్వాత రోహిత్ రిటైర్ అవుతాడని వచ్చిన వార్తలకు రోహిత్ చెక్ పెట్టాడు. తాను వన్డేల నుంచి ఇప్పట్లో రిటైర్ కావట్లేదని రోహిత్ చెప్పాడు. కానీ, 2027లో జరిగే వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ ఆడుతాడా.. లేదా అనే దానిపై సందిగ్ధత మాత్రం అలాగే కొనసాగుతుంది.తాజాగా రోహిత్ రిటైర్‌మెంట్‌పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ స్పందించాడు. 2027 ప్రపంచకప్ ఆడేందుకు రోహిత్ శర్మ అన్ని విధాలుగా అర్హుడని ఆయన అభిప్రాయపడ్డారు. రోహిత్ రిటైర్‌మెంట్ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. "ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో అతను ఆడిన తీరు చూస్తే.. ఎవరైనా అతని కథ ముగిసింది అనుకోరు. రోహిత్‌కు జట్టులో ఉండటం, నాయకత్వం వహించడం ఇష్టమని స్పష్టం చేశాడు. ఇందులో అతను వచ్చే ప్రపంచకప్ ఆడేలనే లక్ష్యం కనిపిస్తోంది. గత ప్రపంచకప్ కోల్పోయాడు. అందుకే మరొకటి ఆడి జట్టుకు అందించాలనే అతను కోరుకుంటున్నాడు" అని పాంటింగ్ పేర్కొన్నారు.

## ఓపెనర్‌గా నేను రెడీ.. ఛాన్స్ ఇవ్వండి: చాహల్




టీం ఇండియా స్పిన్నర్ యుజవేంద్ర చాహల్ చాలాకాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజుల క్రితం తన భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న అతను తాజాగా ఇండియా న్యూజిలాండ్ మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో స్నేహితురాలి మహ్‌వశ్‌తో కనపడి మరోసారి వార్తల్లో నిలిచాడు. అయితే తాజాగా చాహల్ మరో ఆసక్తికర పోస్ట్‌ను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని ఫ్రాంచైజీల ఈ ఎడిషన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాయి. ఈ సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో చాహల్‌ను పంజాబ్ కింగ్స్ జట్టు రూ.18 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే చాహల్ ఈ సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ ప్రాక్టీస్‌లో బ్యాటింగ్ చేసిన చాహల్.. ఆ వీడియోని తన సోషల్‌మీడియా ఖాతాల్లో పోస్ట్ చేశాడు. 'ఓపెనింగ్‌కి ఇంకో స్థానం ఖాళీగా ఉందా.. నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ జట్టు ప్రధాన కోచ్ రిక్కీ పాంటింగ్ అడుగుతూ క్యాప్షన్ పెట్టాడు. ఈ వీడియోలో చాహల్ 'ఎస్ ఇట్స్ టూ' అంటూ వీడియోలో అంటూ పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్‌ని ఇమిటేట్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## రూల్స్ అందరికి ఒక్కటే.. పాకిస్థాన్‌కు ఇచ్చిన పడేసిన ఐసీసీ!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అవార్డుల ప్రదానోత్సవానికి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) నుంచి ఎవరూ హాజరుకాకపోవడంపై తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. పీసీబీ తీరును ఆ జట్టు మాజీ క్రికెటర్లు కూడా తప్పుబట్టారు. ఆతిథ్య దేశంగా అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనరా? అని షోయబ్ అక్తర్ వంటి పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు మండిపడ్డారు.భారత్ విజేతగా నిలవడంతోనే ఈ అవార్డుల ప్రదానోత్సవానికి పీసీబీ అధికారులు హాజరవ్వలేదనే అభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాత్రం.. ఐసీసీ తమ అధికారులను అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించకుండా అవమానించిందని ఆరోపిస్తోంది. పీసీబీ అధ్యక్షుడు మోహ్‌సిన్ నఖ్వీని మినహా ఎవర్నీ ఆహ్వానించలేదని, పీసీబీ సీఈఓ దుబాయ్ మైదానంలో ఉన్నా.. అతన్ని వేదికపై పిలవకుండా అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై ఐసీసీ ముందు తమ నిరసనను తెలియజేస్తామని, లిఖిత పూర్వకమైన వివరణ కోరుతామని కూడా పీసీబీ అధికారి ఒకరు మీడియాతో అన్నారు.అయితే ఈ వాదనను ఐసీసీ తోసిపుచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు పీసీబీ ఆఫీస్ బేరర్స్ ఎవరూ హాజరు కాలేదని స్పష్టం చేసింది. క్రికెట్ బోర్డుల సీఈఓలను ఐసీసీ ఎప్పుడూ ఆహ్వానించదని పేర్కొంది. ఫైనల్ మ్యాచ్‌కు హాజరైన ఐసీసీ సీఈఓ జియోఫ్ అల్లార్డైస్‌ను కూడా స్టేజీ మీదకు ఆహ్వానించలేదని తెలిపింది.'ఐసీసీ ఎప్పుడూ క్రికెట్ బోర్డు అధికారికంగా ఎంపిక చేసిన వారిని మాత్రమే వేడుకల వేదికపైకి ఆహ్వానిస్తోంది. అక్కడ పనిచేసే కార్యాలయ సిబ్బందిని ఎప్పుడూ ఆహ్వానించదు. దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు హాజరైన ఐసీసీ సీఈఓ జియోఫ్ అల్లార్డైస్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించలేదు.'అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ ఐసీసీ అధికారి తెలిపాడు. ఈ ఘటనపై పాకిస్థాన్‌కు తాము ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వమని స్పష్టం చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోహ్‌సిన్ నఖ్వీ హాజరవ్వకుండా చేసిన తప్పిదానికి ఐసీసీ ఎందుకు వివరణ ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆతిథ్యం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ నిరాకరించడంతో హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీని నిర్వహించారు. భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికైన దుబాయ్ వేదికగా జరిగాయి. పాకిస్థాన్ జట్టు వరుస పరాజయాలతో లీగ్ దశలోనే ఒక్క విజయం నమోదు చేయకుండా టోర్నీ నుంచి నిష్క్రమించగా.. భారత్ మాత్రం ఓటమెరుగని జట్టుగా టైటిల్ కైవసం చేసుకుంది.




# మందార పూల టీ తాగితే మీ ఆరోగ్యంలో జరిగేవి అద్భుతాలే.. ట్రై చెయ్యండి!



ఇటీవల కాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. ముఖ్యంగా ఉదయం పూట టీ తాగే విషయంలో చాలామంది తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తేయాకుతో తయారుచేసిన టీ కి బదులు శంఖు పూల టీ, మందార పూల టీ, తులసి ఆకుల తో టీ, గ్రీన్ టీ, బ్లూ టీ, లెమన్ టీ ఇలా రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ప్రస్తుతం మనం మందార పూలతో తయారుచేసే టీ లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. మందార చెట్టు రకరకాల రంగులతో రకరకాల సైజులలో పూస్తుంది. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మందార పువ్వులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడంవల్ల ఇది మన శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. మందార పూల టీతో యవ్వనంగా మందార పూల టీ తాగితే మన చర్మం వృద్ధాప్య సంకేతాలను ఇది తగ్గిస్తుంది. శరీరాన్ని డిహైడ్రేడ్ కాకుండా మందార పూల టీ కాపాడుతుంది. మందార పూల టీ ని తాగడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు కూడా తగ్గుతారు. ఇక మందార పూల టీని తయారు చేసే విధానానికి వచ్చినట్లయితే మందార పువ్వులను బాగా ఎండబెట్టి ఆ ఎండిన పూలను పక్కన పెట్టుకోవాలి. మందార పూల టీ తో బరువుకు చెక్ నీటిని బాగా మరగపెట్టి అందులో ఎండిన మందార పూలను వేసి మరిగించాలి. ఇక మందార పువ్వుల టీ ని తయారు చేయడానికి ఎండిన పువ్వులనైనా, తాజాగా ఉన్న పువ్వులనైనా వాడవచ్చు. ఈ పూల టీని తాగితే బరువు కూడా తగ్గుతారని ఎన్నో అధ్యాయాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనిని ఒక హెర్బల్ టీ గా చెప్తారు. ఈ టీతో అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. సాయిరెడ్డిపై ప్రశ్నల వర్షం.. ఏ క్షణమైనా అరెస్ట్ ! 5 మందార పూల టీ తో డయాబెటిస్, బీపీ కంట్రోల్ మందార పూల టీతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. డయాబెటిస్, మూత్రపిండాలు, గొంతుకు సంబంధించిన వ్యాధులకు మందార పూల టీ ఎంతో బాగా పనిచేస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే మందార టీని తప్పనిసరిగా ట్రై చెయ్యండి. అనేక అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందండి.


# ఈ చిట్కాతో చంకల్లో చెమట, వాసనలకు చెక్

చంకల్లో చెమట పట్టడం అనేది చాలా సాధారణమైన విషయం. ఇది అందరికీ వస్తుంది. అయితే, కొందరికి ఇది ఎక్కువగా వస్తుంది.చంకల్లో చెమట, వాసన అనేది చాలా మందిని ఇబ్బంది పెట్టే సాధారణ సమస్య.దీని వల్ల అసౌకర్యంగా అనిపించవచ్చు. చంకల్లో చెమట పట్టడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం. చంకల్లో చెమట పట్టడానికి కారణాలు: శరీరం వేడెక్కినప్పుడు, చెమట గ్రంథులు చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఇది శరీరాన్ని చల్లబరచడానికి సహాయపడుతుంది.వేడి వాతావరణం, వ్యాయామం, లేదా జ్వరం వంటి కారణాల వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు చెమట ఎక్కువగా వస్తుంది.ఒత్తిడి, ఆందోళన, లేదా భయం వంటి భావోద్వేగాలు కూడా చెమటను పెంచుతాయి.ఈ సమయంలో, అడ్రినలిన్ హార్మోన్ విడుదల అవుతుంది, ఇది చెమట గ్రంథులను ప్రేరేపిస్తుంది.గర్భధారణ, రుతుక్రమం, లేదా మెనోపాజ్ సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల కూడా చెమట ఎక్కువగా వస్తుంది. మన శరీరంలో రెండు రకాల చెమట గ్రంథులు ఉంటాయి. ఎక్రైన్ మరియు అపోక్రైన్. ఎక్రైన్ గ్రంథులు శరీరం అంతటా ఉంటాయి మరియు నీటితో కూడిన చెమటను ఉత్పత్తి చేస్తాయి. అపోక్రైన్ గ్రంథులు చంకలు, గజ్జలు మరియు ఇతర శరీర భాగాలలో ఉంటాయి మరియు ప్రోటీన్లు మరియు కొవ్వులతో కూడిన చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఈ చెమట బ్యాక్టీరియాతో కలిసినప్పుడు దుర్వాసన వస్తుంది. సరైన పరిశుభ్రత పాటించకపోవడం వల్ల చంకల్లో బ్యాక్టీరియా పెరిగి దుర్వాసన వస్తుంది. కొన్ని రకాల ఆహారాలు, ఉదాహరణకు ఉల్లిపాయలు, వెల్లుల్లి మరియు కారంగా ఉండే ఆహారాలు, చెమట వాసనను పెంచుతాయి.ఒత్తిడి మరియు ఆందోళన వల్ల కూడా చెమట ఎక్కువగా వస్తుంది, ఇది దుర్వాసనకు దారితీస్తుంది.కొన్ని వైద్య పరిస్థితులు, ఉదాహరణకు హైపర్ హైడ్రోసిస్ (అధిక చెమట), మధుమేహం మరియు థైరాయిడ్ సమస్యలు, చెమట మరియు దుర్వాసనకు కారణమవుతాయి. చంకల్లో చెమట, వాసనను తగ్గించడానికి కొన్ని చిట్కాలు: రోజూ కనీసం ఒకసారైనా స్నానం చేయడం చాలా ముఖ్యం.యాంటీపెర్స్పిరెంట్ చెమటను తగ్గిస్తుంది మరియు దుర్వాసనను నివారిస్తుంది.కాటన్ దుస్తులు చెమటను పీల్చుకుని చర్మాన్ని పొడిగా ఉంచుతాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి మరియు కారంగా ఉండే ఆహారాలను తగ్గించండి.యోగా, ధ్యానం లేదా ఇతర విశ్రాంతి పద్ధతులను ప్రయత్నించండి.మీకు అధిక చెమట లేదా దుర్వాసన ఉంటే, వైద్యుడిని సంప్రదించండి.



# హెన్నా వాడుతున్నారా ? నల్లని మెరిసే జుట్టు కావాలంటే ఇవి చేర్చండి!

జుట్టు సంరక్షణలో హెన్నా (మెహందీ) అనేది ఒక పురాతన , శక్తివంతమైన సహజ ఔషధం. ఇది జుట్టుకు అద్భుతమైన రంగును ఇవ్వడమే కాకుండా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా సహజంగా ఎరుపు-గోధుమ రంగును కలిగి ఉంటుంది. అయితే, కొన్ని సహజ పదార్థాలను కలిపితే, మీరు మీ జుట్టుకు కావలసిన నలుపు రంగును పొందవచ్చు. అంతేకాకుండా, ఈ సహజ హెన్నా ప్యాక్ మీ జుట్టుకు అదనపు మెరుపును కూడా అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజ మైన హెన్నాను ఉపయోగించడం మీ జుట్టు ఆరోగ్యానికి ఎల్లప్పుడూ ఉత్తమమైనది. నలుపు , మెరిసే జుట్టును సహజంగా పొందడానికి హెన్నా హెయిర్ ప్యాక్‌లో కలపాల్సిన ముఖ్యమైన పదార్థాల గురించి తెలుసుకుందాం.. ఉసిరికాయ (ఆమ్లా): ఉసిరి యజుట్టు సంరక్షణలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఉసిరికాయ జుట్టును నల్లగా చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. హెన్నాలో ఉసిరికాయ పొడిని కలపడం వల్ల, జుట్టు యొక్క సహజ నలుపు రంగు మరింత మెరుగుపడుతుంది. అంతేకాకుండా, ఉసిరికాయ జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు చుండ్రును తగ్గిస్తుంది. ఉసిరికాయ జుట్టుకు సహజమైన కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. ఇండిగో పొడి అనేది నలుపు రంగును అందించే మరొక సహజ పదార్థం. హెన్నా ఎరుపు-గోధుమ రంగును ఇస్తే, ఇండిగో పొడి నీలి రంగును అందిస్తుంది. హెన్నా , ఇండిగో పొడిని కలిపి ఉపయోగించడం ద్వారా, మీరు మీ జుట్టుకు కావలసిన ముదురు నలుపు



రంగును పొందవచ్చు. ఇండిగో పొడి జుట్టును రంగు వేయడమే కాకుండా, జుట్టును మృదువుగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు యొక్క ఆకృతిని మెరుగుపరుస్తుంది మరియు జుట్టు చిట్లడాన్ని తగ్గిస్తుంది. కాఫీ పొడి: కాఫీ పొడి సహజంగా జుట్టుకు గోధుమ లేదా ముదురు గోధుమ రంగును ఇవ్వడానికి ఉపయోగిస్తారు. హెన్నాలో కాఫీ పొడిని కలపడం వల్ల, హెన్నా యొక్క ఎరుపు రంగు తటస్థీకరించబడుతుంది . జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. కాఫీ పొడి జుట్టును మృదువుగా, మెరిసేలా చేయడానికి కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ఉత్తేజపరుస్తుంది . జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా, కాఫీ పొడి జుట్టుకు ఒక ప్రత్యేకమైన సువాసనను అందిస్తుంది. టీ పొడి కషాయం (టీ డికాక్షన్): టీ పొడి కషాయం హెన్నా ప్యాక్ కోసం ఒక ముఖ్యమైన ద్రవ ఆధారం. సాధారణ నీటికి బదులుగా టీ పొడి కషాయాన్ని ఉపయోగించడం వల్ల, హెన్నా యొక్క రంగు విడుదల మరింత మెరుగుపడుతుంది . నలుపు రంగు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. టీ పొడి కషాయం జుట్టును నల్లగా చేయడమే కాకుండా, జుట్టుకు ఒక సహజమైన మెరుపును కూడా అందిస్తుంది. ఇది చుండ్రును తగ్గించడానికి మరియు, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. స్ట్రాంగ్ టీ డికాక్షన్ కోసం బ్లాక్ టీ లేదా కాఫీ టీ పొడిని ఉపయోగించవచ్చు. ఖీవఈనీఏఏవనిటవట ఈనీతీ జనీబీ "మందార పూల టీ తాగితే మీ ఆరోగ్యంలో జరిగేవి అద్భుతాలే.. ట్రై చెయ్యండి!" నిమ్మరసం: నిమ్మరసం హెన్నా ప్యాక్‌లో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది హెన్నా యొక్క రంగు విడుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ హెన్నా ఆకుల నుండి రంగును సమర్థవంతంగా విడుదల చేస్తుంది, ఇది జుట్టుకు మరింత ప్రకాశవంతమైన రంగును అందిస్తుంది. అంతేకాకుండా, నిమ్మరసం చుండ్రును తగ్గించడానికి, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందిస్తుంది. అయితే, నిమ్మరసం సున్నితమైన చర్మం కలిగిన వారికి చికాకు కలిగించవచ్చు, కాబట్టి కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించండి. హెన్నా హెయిర్ ప్యాక్ తయారీ విధానం: ఒక ఇనుప పాత్రలో హెన్నా పొడిని తీసుకోండి. మీకు జుట్టు పొడవును బట్టి హెన్నా పొడి మొత్తాన్ని నిర్ణయించుకోండి. అందులో ఉసిరికాయ పొడి, ఇండిగో పొడి, కాఫీ పొడిని కలపండి. మీరు ఎంత నలుపు రంగును కోరుకుంటున్నారో దాని ప్రకారం ఈ పొడుల మోతాదును సర్దుబాటు చేసుకోవచ్చు. ముదురు నలుపు కోసం ఇండిగో పొడిని ఎక్కువ మొత్తంలో ఉపయోగించండి. టీ పొడి కషాయాన్ని వేడి చేసి, కొద్దిగా చల్లారనివ్వండి. వేడి టీ కషాయాన్ని పొడి మిశ్రమంలో కొద్ది కొద్దిగా కలుపుతూ ఉండలు లేకుండా పేస్ట్‌లా తయారు చేసుకోండి. చివరగా, కొద్దిగా నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా లేదా కనీసం 8 గంటలు నానబెట్టండి. నానబెట్టడం వల్ల పదార్థాలన్నీ కలిసి హెన్నా రంగు బాగా విడుదల అవుతుంది. హెన్నా హెయిర్ ప్యాక్ ను ఎలా ఉపయోగించాలి: హెన్నా ప్యాక్‌ను జుట్టుకు అప్లై చేసే ముందు మీ జుట్టును శుభ్రం చేసుకోండి. నూనె లేదా క్రీమ్ లేకుండా జుట్టు పొడిగా ఉండాలి. చేతులకు గ్లోవ్స్ వేసుకొని, బ్రష్ లేదా చేతితో హెన్నా పేస్ట్‌ను జుట్టు కుదుళ్ల నుండి చివర్ల వరకు బాగా పట్టించండి. జుట్టు మొత్తానికి సమానంగా అప్లై చేయాలి. హెన్నా ప్యాక్‌ను కనీసం 2-3 గంటలు జుట్టుపై ఆరనివ్వండి. మీరు రంగును బట్టి సమయాన్ని పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. గోరువెచ్చని నీటితో హెన్నాను శుభ్రం చేసుకోండి. షాంపూ ఉపయోగించకుండా నీటితో మాత్రమే కడగాలి. హెన్నా రంగు పూర్తిగా జుట్టుకు పట్టడానికి 24 గంటలు పడుతుంది, కాబట్టి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేయవచ్చు. ఈ సహజ పదార్థాలను ఉపయోగించి తయారుచేసిన హెన్నా హెయిర్ ప్యాక్ మీ జుట్టుకు సహజమైన నలుపు రంగును , మెరుపును అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన ఈ పద్ధతిని ప్రయత్నించడం మీ జుట్టు ఆరోగ్యానికి, అందానికి చాలా మంచిది.

# చర్మ సౌందర్యాన్ని పెంచే కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలివే!

యవ్వనంగా ఉండాలని, అందంగా కనిపించాలని ఎవరు మాత్రం కోరుకోరు. ప్రతి ఒక్కరు చర్మ సౌందర్యంతో అందంగా ఉండాలని కోరుకుంటారు. అటువంటివారు చర్మ సౌందర్యానికి ఎటువంటి ఆహారాలు తీసుకోవాలో తెలుసుకోవాలి. మన చర్మం నివారింపును సంతరించుకోవాలంటే యవ్వనంగా కనిపించాలంటే చక్కని మెరుపును సొంతం చేసుకోవాలంటే కొల్లాజెన్ ఎంతో అవసరం. కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలు ఇది మన చర్మాన్ని వృద్ధాప్యం రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్యం రాకుండా అనేక సౌందర్య సాధనాలను మనం ఉపయోగిస్తాం కానీ వాటికంటే సమతుల్యమైన ఆహారం, కొల్లాజెన్ పోషకాలతో ఉన్న ఆహారం తీసుకోవడం ఎంతో మంచిది. అటువంటి ఆహారాలలో కొన్ని ఆహారాలను మనం తెలుసుకుందాం. అవకాడో అవకాడో పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఈ పుష్కలంగా ఉంటాయి. అధిక సల్ఫర్, జింక్ కూడా ఉంటాయి. ఇది కొల్లాజన్ విచ్ఛిన్నతను నివారించడంలో సహాయపడుతుంది మన స్కిన్ టోన్ ను నిర్వహిస్తుంది ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. డ్రై ఫ్రూట్స్ బాదంపప్పు, వాల్నట్, జీడిపప్పు,




అవిసె గింజలు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడడానికి, కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో దోహదం చేస్తాయి. వీటిని నిత్యం మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే చర్మం ముడతలు రాకుండా ఉంటుంది. ఆకుకూరలు, బ్రోకలీ బచ్చలి కూర బ్రోకలీ వంటి క్లోరోఫిల్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల కొల్లాజెన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి చర్మం యొక్క స్థితిస్థాపకతను పెంచి ముడతలను నివారిస్తాయి. సిట్రస్ పండ్లు నిమ్మ, నారింజ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రో కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో సహాయం చేస్తుంది. ఇది కొల్లాజెన్ గ్రహించే శరీర సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది. టమాటాలు, గుడ్లు టమాటాలలో కూడా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మన చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతుంది. కొల్లాజన్ ఉత్పత్తికి ప్రోత్సాహాన్ని అందించి రక్షిస్తుంది. అంతేకాదు కోడిగుడ్లలో కూడా సల్ఫర్, ప్రోలిన్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతునిస్తాయి. మన చర్మ ఆరోగ్యాన్ని రక్షించడానికి దోహదం చేస్తాయి.



# సినిమా



## 20 ఏళ్ల తర్వాత సేమ్ సీన్ రీ క్రియేట్



రెండు దశాబ్దాల క్రితం వచ్చిన '7/జీ బృందావన్ కాలనీ' సినిమా ఒరిజినల్ వర్షన్ తమిళ్‌లో ఎంత విజయాన్ని సొంతం చేసుకుందో కానీ తెలుగులో మాత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇరవై ఏళ్లు అవుతున్నా సినిమా ఇప్పటికి టీవీలో వస్తుంటే జనాలు తెగ చూస్తూ ఉంటారు. అప్పటి యువతరం మాత్రమే కాకుండా ఇప్పుడు యూత్ కూడా సినిమాను తెగ ఎంజాయ్ చేస్తుంటారు. ఇటీవల సినిమాను రీ రిలీజ్ చేస్తే స్టార్ హీరోల సినిమాల స్థాయిలో వసూళు దక్కించుకుంది. ఒక డబ్బింగ్ సినిమాకు ఇంత క్రేజ్ దక్కడం మరెప్పుడూ చూసి ఉండరు. తెలుగులో ఈ సినిమా సాధించిన విజయం గురించి ఎంత చెప్పినా తక్కువే అనడంలో సందేహం లేదు. సెల్వ రాఘవన్ దర్శకత్వంలో రూపొందించి 2004లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన '7/జీ బృందావన్ కాలనీ' సినిమాలో హీరోగా రవి కృష్ణ నటించగా, హీరోయిన్‌గా సోనియా అగర్వాల్ నటించారు. వారిద్దరి నటన, ఇద్దరి కెమిస్ట్రీ సినిమాకు హైలైట్‌గా నిలిచాయి. ఇక హీరో రవి కృష్ణ తండ్రి పాత్రతో పాటు సుమన్ శెట్టి ఇలా ప్రతి ఒక్క పాత్ర ప్రేక్షకులను అలరించింది. సుమన్ శెట్టి పాత్ర నవ్విస్తే కొన్ని పాత్రలు ఏడిపించాయి. మొత్తంగా ఆ సినిమా ఒక అద్భుతమైన దృశ్య కావ్యం అని అప్పట్లో సినిమాను చూసిన వారు ఇప్పటికీ అంటూ ఉంటారు. అలాంటి సినిమాలోని సన్నివేశాలను ఎన్నో స్టేజ్‌లపై రీ క్రియేట్ చేశారు, ఎన్నో సినిమాల్లోనూ వాడిన విషయం తెల్సిందే లెక్కలు ఇప్పటి వరకు రీ క్రియేట్ చేసిన వీడియోలను చూశాం. కానీ మొదటి సారి ఆ సినిమాలో హీరో హీరోయిన్‌గా నటించిన రవికృష్ణ, సోనియా అగర్వాల్ కలిసి బస్‌స్టాండ్ సీన్‌ను రీ క్రియేట్ చేసి సర్‌ప్రైజ్ చేశారు. జీ తెలుగులో ఒక కార్యక్రమంలో పాల్గొన్న వీరిద్దరు అప్పటి సన్నివేశాన్ని స్టేజ్‌పై రీ క్రియేట్ చేసి అక్కడున్న వారు అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. రవికృష్ణ గుర్తు పట్టనంత మారాడు, కానీ సోనియా అగర్వాల్ మాత్రం అస్సలు మారలేదు. ఆమె లుక్ అలాగే ఉంది. అంతే కాకుండా ఎక్స్ ప్రెషన్స్ ఇద్దరివీ ఏమాత్రం తప్పలేదు. సినిమాలో ఎలా అయితే కనిపించారో అలాగే ఇద్దరూ కనిపించి మెప్పించారు. అందుకే ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 7/జీ బృందావన్ కాలనీ విడుదలై 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెల్సిందే. దర్శకుడు సెల్వ రాఘవన్ సినిమా సీక్వెల్‌ను ప్రకటించి ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టాడు. మొదటి పార్ట్‌లో సోనియా పాత్ర చనిపోయినట్లు చూపించారు. కనుక సీక్వెల్‌లో ఆమె కనిపించదు. రవికృష్ణ, అనశ్వర రాజన్ ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. అంతే కాకుండా యంగ్ జంట సైతం ఈ సినిమాలో కనిపించబోతున్నారని సమాచారం అందుతోంది. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారని సమాచారం అందుతోంది. తెలుగులోనూ భారీ ఎత్తున ఈ సినిమా విడుదల చేయాలని అంతా కోరుకుంటున్నారు.

## రూ.2 కోట్ల అందం... ఛాంపియన్స్ ట్రోఫీ అనుష్క లుక్ లెక్కలు


దుబాయిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. మరోసారి ఛాంపియన్స్ ట్రోఫీ దక్కించుకోవడంతో వన్డే వరల్డ్ కప్ సందర్భంగా పోయిన పరువును నిలబెట్టుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కి టీం ఇండియాకు ఆటగాళ్ల కుటుంబ సభ్యులు స్టేడియంలో సందడి చేశారు. ముఖ్యంగా మ్యాచ్ గెలిచిన తర్వాత క్రికెటర్స్ సంబరాల్లో కుటుంబ సభ్యులు కూడా పాలు పంచుకున్నారు. రోహిత్ శర్మ తన భార్య, పాపతో కలిసి స్టేడియంలో సందడి చేయగా, జడేజా తన ఎమ్మెల్యే భార్య, పాపతో ఫోటోగ్రాఫర్లకు ఫోజ్‌లు ఇచ్చారు. మొత్తంగా ఛాంపియన్స్ ట్రోఫీ విజయోత్సవంలో ఫ్యామిలీ మెంబర్స్ ప్రముఖంగా కనిపించారు. మ్యాచ్ పూర్తి అయి ప్రైజ్ ఇవ్వడానికి ముందు విరాట్ కోహ్లీ, అనుష్క శర్మలు కెమెరా కంట పడ్డారు. ఇద్దరి వీడియోలు చాలానే వైరల్ అయ్యాయి. అనుష్కకి విరాట్ బాటిల్ క్యాప్ తీసి ఇచ్చిన వీడియో బాగా వైరల్ అయింది. అంతే కాకుండా ఆ సమయంలో అనుష్క ధరించిన ఔట్ ఫిట్, ఆమె స్టైల్ గురించి కూడా ప్రముఖంగా చర్చ జరిగింది. అనుష్క ధరించిన డ్రస్, ఇతర అలంకరణ వస్తువులు అన్ని కలిపి దాదాపు రూ.2 కోట్ల విలువ చేస్తాయని సోషల్ మీడియాలో జనాలు మాట్లాడుకుంటున్నారు. అంత ఖరీదైన ఫ్యాషన్ అలంకరణ వస్తువులను కేవలం అక్కడ అనుష్క మాత్రమే ధరించి ఉందంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కి హాజరు అయిన సమయంలో అనుష్క ధరించిన మాజే బీడెడ్ డెనిమ్ షర్ట్ రూ.28,356 కాగా, వీవ్డ్ డాట్స్ ఉన్న మాజే షార్ట్స్ రూ.26,439లు. అనుష్క ధరించిన దుస్తుల కంటే ఆమె వేసుకున్న అలంకరణ సామాగ్రి ఎక్కువ రేటు ఉన్నాయి. ముఖ్యంగా ఆమె ధరించిన రిఫ్లెక్షన్ డి కార్టియన్ బ్రాస్లెట్ ఖరీదు రూ.1.15 కోట్లు. మరో బ్రాస్‌లెట్ ఖరీదు రూ.15.25 లక్షలు. ఆమె చేతిలో కలిగి ఉన్న హ్యాండ్



బ్యాగ్ ఖరీదు రూ.1.75 లక్షలు. ఇక ఆమె ధరించిన షూ సింపుల్‌గానే కనిపిస్తున్నా వాటి ఖరీదు ఆన్‌లైన్‌లో ఏకంగా రూ.12,800లుగా చూపిస్తుంది. మొత్తంగా అనుష్క శర్మ తన ఫ్యాషన్ లుక్ కోసం, ట్రెండీ లుక్ కోసం దాదాపుగా రూ.2 కోట్లను ఖర్చు చేసింది. అంత ఖరీదైన దుస్తులు, అంతటి ఖరీదైన ఆభరణాలు వేసుకున్న కారణంగా అనుష్క మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం చాలా సింపుల్‌గా చీర కట్టులో వచ్చిన జడేజా భార్య గురించి మాట్లాడుతున్నారు. మొత్తానికి అనుష్క శర్మ ఎప్పుడు ఏం చేసినా చాలా స్పెషల్ అని దీన్ని బట్టి మరోసారి అర్థం అయింది. ఈమధ్య హీరోయిన్‌గా నటించనప్పటికీ అనుష్క బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తే ఏడాదికి కనీసం రూ.10 కోట్ల ఆదాయం వస్తుంది. కనుక ఆమె ఆ స్థాయిలో ఫ్యాషన్‌గా కనిపించేందుకు ఖర్చు చేయడం తప్పు లేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మహేష్ బాబు - రాజమౌళి కాంబో.. డిప్యూటీ సీఎం ఏమన్నారంటే..

టాలీవుడ్ సినీ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న సినిమా ఎస్ఎస్ఎమ్‌బీ29పై రోజుకో ఆసక్తికరమైన అప్‌డేట్ వస్తూనే ఉంది. మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతుండటంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ దశలోనే సినిమాపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం రాజమౌళి అంతర్జాతీయ టెక్నీషియన్లతో కలిసి పని చేస్తున్నారని సమాచారం. ఇప్పటి వరకు వచ్చిన అప్‌డేట్స్ ప్రకారం, ఈ సినిమాలో బాలీవుడ్, మాలీవుడ్ నుంచి కూడా భారీ స్థాయి తారాగణం కనిపించబోతోంది. మహేష్ బాబు ప్రధాన పాత్ర పోషిస్తుండగా, మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ సినిమాలో మరో హాలీవుడ్ స్థాయి స్టార్ కూడా భాగమయ్యే అవకాశం ఉందని బలమైన సమాచారం ఉంది. అందుకే, తాజాగా వచ్చిన ఓ అప్‌డేట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే, ఇటీవల ఓ లొకేషన్ నుంచి వచ్చిన లీక్ వీడియో మాత్రం ఊహించని పరిస్థితులను కలిగించింది.




ఒడిశాలో జరుగుతున్న షూటింగ్ సమయంలో మహేష్ బాబు యాక్షన్ సీన్ షూట్ జరుగుతుండగా, ఓ వీడియో లీకై సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో, రాజమౌళి టీమ్ అప్రమత్తమై భద్రతను మరింత కఠినతరం చేసిందని సమాచారం. రాజమౌళి సినిమాలపై అంత భారీ క్రేజ్ ఉండటంతో, చిన్న చిన్న లీక్‌లు కూడా సినిమాకు ప్రాధాన్యత పెంచుతాయి. కానీ, టీజర్ లేదా ఫస్ట్ లుక్ విడుదలకు ముందే సినిమాకు సంబంధించి ఏదైనా బయటకు రావడం చిత్రబృందాన్ని కాస్త అసహనానికి గురి చేసినట్లే. ఇక ఒడిశా డిప్యూటీ సీఎం చేసిన ఓ ప్రకటన ప్రకారం, బాలీవుడ్ గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కూడా ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇది నిజమే అయితే, ఎస్ఎస్ఎమ్‌బీ29 సరిగ్గా హాలీవుడ్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తుందనేది స్పష్టమవుతోంది. ఈ చిత్రానికి సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం, ఒడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో ప్రధానంగా షూటింగ్ జరుపుకోవడమే. ఇప్పటి వరకు చాలా పాన్ ఇండియా సినిమాలు ఉత్తర భారతదేశం, కేరళ, ఇతర అందమైన లొకేషన్లలో షూట్ చేసినా, ఒడిశా అంత పెద్ద ప్రాజెక్ట్‌కు వేదిక కావడం ఇదే తొలిసారి. ఇటీవలి కాలంలో, పుష్ప 2 కూడా మల్కాన్‌గిరిలో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేసింది.



## బెల్లంకొండ మల్టీస్టారర్ డేట్ మారిందా?

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందిన 'భైరవం' సినిమా విడుదలకు సిద్ధం అవుతోంది. బెల్లంకొండతో పాటు ఈ సినిమాలో మంచు మనోజ్, నారా రోహిత్ ముఖ్య పాత్రల్లో నటించిన కారణంగా అంచనాలు భారీగా పెరిగాయి. ఇది ఒక మల్టీస్టారర్ మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఏకంగా ముగ్గురు హీరోలు ఈ సినిమాలో ఉండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అందుకే ఏమాత్రం అంచనాలకు తగ్గకుండా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా దర్శకుడు విజయ్ ప్లాన్ చేస్తున్నాడు. తన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాలోనూ విభిన్నమైన స్టోరీ పాయింట్‌ను టచ్ చేసినట్లు తెలుస్తోంది. నిన్న మొన్నటి వరకు 'భైరవం' సినిమాను ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మేకర్స్ చెబుతూ వచ్చారు. ఏప్రిల్ 4న సినిమా విడుదల దాదాపు కన్ఫర్మ్ అని అంతా అనుకుంటున్నారు. ఇలాంటి సమయంలో సినిమాను మరింత క్వాలిటీతో, ఎక్కువ శాతం మంది ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను వాయిదా వేయాలని నిర్ణయించారట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం భైరవం సినిమాను ఏప్రిల్ 18న విడుదల చేయాలని నిర్ణయించారు. ఆ సమయంలో అనుష్క నటించిన 'ఘాటీ' సినిమా విడుదల కాబోతుంది. అనుష్క ఘాటీ సినిమాను ఏప్రిల్ 18న విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. ఘాటీ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. దాంతో ఆ తేదీని భైరవం సినిమాకి వినియోగించాలని మేకర్స్ భావిస్తున్నారట. అందుకే భైరవం సినిమాను ఏప్రిల్ 4 నుంచి ఏప్రిల్ 18కి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన అతి త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే మేకర్స్ సినిమా పబ్లిసిటీ కార్యక్రమాలు మొదలు పెట్టారు. త్వరలోనే సినిమా నుంచి పాటను విడుదల చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. రెండు వారాల ఆలస్యంగా సినిమా విడుదల కాబోతున్న కారణంగా ప్రమోషన్‌కి మరింత సమయం లభిస్తుంది. కనుక ఎక్కువ పబ్లిసిటీ చేసే అవకాశాలు ఉన్నాయి. మంచు మనోజ్ చాలా కాలం తర్వాత నటిస్తున్న సినిమా కావడంతో పాటు నారా రోహిత్ సైతం ఈ సినిమాలో నటించడం వల్ల అంచనాలు పెరిగాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**